నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 11 సంచిక: 488 బుధవారం, 02 అక్టోబర్, 2024 పేజీలు - 8 వెల : 3/-









## జపాన్ ట్రాఫిక్ నియంత్రణలో పాదచారులకు ప్రాధాన్యత

- ప్రతిసారి మూడు వేల మంది దాటే షిబుయా క్రాసింగ్ ఒక అద్భుతం
- హైదరాబాద్ లో కూడా షిబుయా తరహా ట్రాఫిక్ నియంత్రణ
- -భట్టి విక్రమార్క మల్లు

టోక్యో నుంచి సింగరేణి అక్టోబర్ 01, 2024మహానగర ట్రాఫిక్ నియంత్రణలో జపాన్ దేశం ఆదర్శప్రాయమని ముఖ్యంగా టోక్యో నగరంలో షిబుయా క్రాసింగ్ ఒక అద్భుతమని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. మూడు రోజుల జపాన్ పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం సాయంత్రం టోక్యో నగరంలో హచుకో రైల్వే స్టేషన్ వద్ద గల షిబుయా క్రాసింగ్ ను సందర్శించారు. ఒకేసారిగా 3,000 మంది బాటసారులు ఎటువంటి ఆటంకం లేకుండా రోడ్లు దాటడానికి చేసిన ఏర్పాటును ఆయన పరిశీలించారు.

రోజుకు కనీసం 5 లక్షల మంది పాదచారులు ఒక్క చిన్న ప్రమాదం జరగకుండా ఈ రైల్వే మరియు రోడ్డు కూడలి నుండి దాటుతుంటారని, ప్రపంచంలోనే ఇది అతి పెద్ద రక్షణతో కూడిన పాదచారుల క్రాసింగ్ అని ఆయన ప్రశంసించారు. హైదరాబాద్ లో అత్యంత రద్దీగా ఉండే కూడళ్లలో షిబుయా తరహా ట్రాఫిక్ నియంత్రణ పద్ధతిని అమలు జరపనున్నామని శ్రీ భట్టి విక్రమార్క తెలిపారు. షిబుయా క్రాసింగ్ వద్ద భారత ఎంబసీ అధికారులు అక్కడ వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతికతను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఈ సందర్భనలో పాల్గొన్నారు.



## నాణ్యతపై రాజీ పడొద్దు

- తయారీ నుంచి సరఫరా దాకా పటిష్ట పర్యవేక్షణ ఉండాలి
- అంగన్ వాడీ చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం దృడంగా ఉంటుంది
- మహిళా శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ఫుడ్స్ పై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్ : అంగన్ వాడీ కేంద్రాలకు మరింత నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఆహర తయారి కేంద్రాల నుంచి అంగన్ వాడీ కేంద్రాలకు చేరే దాకా పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళ వారం నాడు సచివాలయంలో తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఏం ఏ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ లతో కలసి సంబంధిత శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ నుంచి అంగన్ వాడీలకు సప్లై అవుతున్న ఆహర వస్తువుల నాణ్యతను సమీక్షించారు. తెలంగాణ ఫుడ్స్ తయారీ కేంద్రాల నుంచి అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా సకాలంలో జరగాలని సూచించారు. ఆలస్యంగా సరఫరా చేసే ట్రాన్స్ పోర్టర్ల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్ వాడీలకు సరఫరా అయ్యే ఆయిల్, పప్పులు, బాలమృతం, ఆహర పధార్ధాల్లో నాణ్యతపై రాజీ వడొద్దన్నారు. ఎదిగే వయసులో చిన్నారులకు మంచి పోషకాలను అందిస్తేనే..దేశం దృడంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫుడ్స్ లో వినియోగిస్తున్న రా మెటిరియల్ ధరలను గత పదేండ్లుగా సవరించని నేపథ్యంలో...ధరల సవరణ కోసం ఫైనాన్స్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ఫుడ్స్ అధికారులతో త్రిమెన్ కమిటి వేస్తున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. నివేదిక ఆదారంగా ధరల సవరణపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. టెండర్లు, సప్లయర్ల ఎంపికలో మరింత పారదర్శకత పెంచాలని అధికారులను ఆదేశించారు మంత్రి సీతక్క. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా తమ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని..అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలన్నారు. అంగన్ వాడీలకు అవసరమైన సరుకుల స్థానిక లభ్యతపై అధ్యయనం చేయాలని ఆదేశించారు మంత్రి సీతక్క. తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ ద్వారా అంగన్ వాడీలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాలు, నాణ్యత, పరిమాణం తదితర అంశాలపై ఆ శాఖ ఛైర్మన్ ఎం ఏ ఫహీం నివేదించారు. నాణ్యతలో రాజీ లేకుండా తమ కార్పోరేషన్ నుంచి పోషకాలతో కూడిన నాణ్యమైన వస్తువలను సరఫరా చేస్తామన్నారు.

# పేద, ధనిక అనే తేడా లేదు

- తెలంగాణలోని ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు
- పైలట్ ప్రాజెక్టు పర్యవేక్షణకు ఆర్డీవో స్థాయి ప్రత్యేక అధికారులు
- ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలి
- దసరా లోపు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- యూడిఏ పరిధి పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- సన్న, దొడ్డు రకాల ధాన్యం కొనుగోలుకు వేరువేరుగా కేంద్రాలు
- యుద్ధ ప్రతిపాదికన వరద ప్రాంతాలలో మరమత్తులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, 1 అక్టోబర్, 2024: పేద, మధ్య, ధనిక వర్గాలు, కుటుంబాలు అనే తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, యూనిక్ నెంబర్ తో స్మార్ట్ కార్డు ఇవ్వడమే ఫ్యామిలీ కార్డు ప్రధాన ఉద్దేశ్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత మేరకు వారికి మేలు చేయాలన్న సంకల్పంతోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకొస్తున్నామని వెల్లడించారు.

అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ కార్డులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, వాస్తవానికి దగ్గరగా జాగ్రత్తగా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి మంగళవారం నాడు చీఫ్ సెక్రెటరీ శ్రీమతి శాంతి కుమారి తో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటి (యూడిఏ), ఎల్ఆర్ఎస్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ధాన్యం కొనుగోళ్ళు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ల తో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ తెలంగాణ ఫ్యామిలి డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాలలోని 238 ప్రాంతాలలో పైలట్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నామని ఇప్పటికే ఈ ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకోవాలని, ఒకవేళ పూర్తిగా పట్టణ / నగర నియోజకవర్గాలైతే రెండు వార్డులు / డివిజన్లు ఎంచుకోవాలని సూచించారు. ఈ నెల మూడవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు ఎంపిక చేసిన ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో (డోర్-టు-డోర్) వివరాలను పకడ్బందీగా సేకరించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను పర్యవేక్షించేందుకు గాను ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే మండలానికి ఒక తహశీల్దారును కూడా నియమిస్తున్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులు చేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెల్త్ కార్డుల విధానం, అమలు వాటి ఫలితాలపై తెలంగాణ అధికారుల బృందం మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, కర్ణాటక, హర్యానా రాష్ట్రాలలో పర్యటించి ముఖ్యమంత్రి గారితో పాటు క్యాబినెట్ సబ్-కమిటీకి నివేదిక అందజేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి గారు దీనిపై సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని దానికి అనుగుణంగానే పైలట్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నామని ఈ నెల మూడవ తేదీన ఈ పైలట్ ప్రాజెక్టు ముఖ్యమంత్రి గారు ప్రారంభిస్తారని వెల్లడించారు.ఈ పైలట్ ప్రాజెక్టులో ఎదురయ్యే మంచి చెడులను, పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు అంశాన్ని పరిశీలిస్తామన్నారు.



ఎల్ఆర్ఎస్ :

గత నాలుగు సంవత్సరాలనుంచి లక్షలాది మంది ఎల్ఆర్ఎస్ కోసం ఎదురు చూస్తున్నారని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రతిపాదికన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో జరగడం లేదని, కొన్ని జిల్లాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు ఉంటే పదుల సంఖ్యలో పరిష్కరించడం పట్ల మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు.అర్బన్ డెవలప్మెంట్ అథారిటి (యూడిఏ):

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (యూడిఏ)ల పరిధి పెంపు, కొత్త యుడిఏల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే కలెక్టర్లు పంపించాలని ఆదేశించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు:

గత ప్రభుత్వం ఎంతో గొప్పగా ఆర్భాటంగా ప్రకటించి అరకొరగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని, ఇందులో కొన్ని మాత్రమే పూర్తి అయ్యాయని, ఈ పూర్తి అయిన ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేసి దసరా లోపు వారికి అప్పగించాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఇందుకోసం జిల్లా ఇన్-చార్జ్ మంత్రి ఛైర్మన్ గా, జిల్లా కలెక్టర్ కన్వీనర్ గా మరికొంతమంది సభ్యులతో కమిటీ ని ఏర్పాటు చేస్తామన్నారు.

వరద సహాయం :

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రప్రభుత్వం 29 జిల్లాలకు, ఒక్కో జిల్లాకు మూడు కోట్ల రూపాయల చొప్పున, ఖమ్మం, సూర్యపేట, కొత్తగూడెం, మహబూబాబాద్ నాలుగు జిల్లాలకు ఒక్కో జిల్లాకు ఐదు కోట్ల రూపాయల చొప్పున, మున్సిపాలిటీలకు కోటి రూపాయలు, కార్పొరేషన్లకు రెండు కోట్ల రూపాయల చొప్పున కేటాయించడం జరిగిందని, వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే మరమత్తులు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అంగన్ వాడీ కేంద్రాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి మరమత్తులు చేపట్టాలన్నారు.

ధాన్యం కొనుగోలు :

తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 35 సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఈ ఖరీఫ్ సీజన్ నుంచే అందిస్తున్నామని మంత్రిగారు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కోసం రాష్ట్రవ్యాప్తంగా 7144 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, సన్న ధాన్యానికి దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు సన్నరకాలు 30 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం వస్తుందని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.రైతాంగానికి ఏ చిన్న సమస్య కూడా రాకుండా కొనుగోళ్లను ప్రక్రియను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటిల పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అరవింద్ కుమార్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ డీ.ఎస్. చౌహాన్, పంచాయత్ రాజ్ కార్యదర్శి శ్రీ లోకేశ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హౌసింగ్ కార్యదర్శి శ్రీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి స్కూళ్లకు దసరా సెలవులు

హైదరాబాద్ అక్టోబర్ 1 : విద్యార్థులకు దసరా సెలవులు వచ్చేశాయి. బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా సెలవులు ప్రకటించింది. మళ్లీ స్కూళ్లు తెరుచుకునేది అక్టోబర్ 15ననే. దసరాకు చాలా మంది సొంతూళ్లకు వెళ్లనున్నారు. ఒకవేళ ప్రైవేట్ యాజమాన్యం సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్ష

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారు ఈరోజు అనగా 01 అక్టోబర్ , 2024న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగర్వాల్ గారితో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు పాల్గొన్నారు. సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్ , గుంటూరు మరియు నాందేడ్ మొత్తం ఆరు డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ సెప్టెంబరు, 2024 మాసంలో అధికారులు మరియు



సూపర్‌వైజర్లు నిర్వహించిన సుమారు 1200 భద్రతా తనిఖీలకు సంబందించిన వివరాలపై సమీక్షించారు. తనిఖీల సమయంలో ఏవైనా లోపాలు మరియు రైల్వే ఆస్తుల నిర్వహణపై ఏదేని లోటుపాట్ల ను గుర్తించినచో వాటిని వీలైనంత త్వరగా సరిదిద్దాలని ఆయన ఆదేశించారు. ప్రతినెలా అధికారులు/ సూపర్‌వైజర్‌ల క్షేత్ర స్థాయి భద్రతా తనిఖీల సంఖ్యను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని భద్రతా సంబంధిత రిజిస్టర్లు మరియు రికార్డులను క్షేత్ర స్థాయి సిబ్బంది విధివిధానాల ప్రకారం నిర్వహించాలని మరియు రైళ్లు సజావుగా నడపడానికి సురక్షితమైన పని పద్ధతులను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు.శ్రీ అరుణ్ కుమార్ జైన్ సెప్టెంబరు, 2024 నెలలో చేపట్టిన సేఫ్టీ డ్రైవ్‌ల సారాంశాన్ని కూడా సమీక్షించారు. భద్రతకు సంబంధించిన సిగ్నలింగ్, ఇంజినీరింగ్ పరికరాలు మరియు స్టేషన్ ఆస్తులు మొదలైన వాటి లభ్యత మరియు పనితీరుపై దృష్టి పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. సిబ్బంది పనివేళలు మెరుగుపడడాన్ని జనరల్ మేనేజర్ అభినందించారు మరియు సిబ్బందికి సరైన విశ్రాంతి ఉండేలా అదే విధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## రోడ్లపై ఉన్న ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు తొలగించాల్సిందే

### స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ అక్టోబర్ 1 : భారత్ లౌకిక దేశమని రోడ్లను ఆక్రమించి కట్టిన ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు వంటి ఏ మతానికి చెందిన కట్టడాలనైనా తొలగించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బుల్డోజర్ జస్టిస్ ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను మంగళవారం సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్. గవాయ్, జస్టిస్ కెవి. విశ్వనాథన్ విచారించారు.రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. ఒకటీ రెండు సంఘటనల ఆధారంగా న్యాయస్థానం ఓ అంచనాకు రావద్దని కోరారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి ముందుగా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ కట్టడాలని తేల్చాక నోటీసులు ఇచ్చి కూల్చివేస్తున్నట్లు వివరించారు. ఏదో ఒక ఘటననో, ఓ వర్గం వారి ఆరోపణలతోనో కూల్చివేతలు అక్రమమని భావించవద్దని కోరారు.దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు ధర్మాసనం%ా% మనది లౌకిక దేశమని గుర్తుచేస్తూ మత విశ్వాసాలకన్నా ప్రజల భద్రతే ముఖ్యమని గతంలోనూ పలు తీర్పుల్లో స్పష్టం చేసినట్లు తెలిపింది. రోడ్లపై ఉన్న మతపరమైన కట్టడాలను తొలగింపును కోర్టు సమర్థించిందని గుర్తుచేసింది. నిందితుల ఇళ్ల కూల్చివేత విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఆక్రమణల తొలగింపు చట్టప్రకారమే జరగాలన్నదే ధర్మాసనం అభిప్రాయమని పేర్కొంది.

# తారా కళాశాలలో బతుకమ్మ సంబరాలు




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఇతర అన్ని విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. బతుకమ్మ అనేది తెలంగాణ ఆడపడుచులు 1000 సంవత్సరాల నుండి ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ అని తెలిపినారు. వివిధ రకాల పూలతో బతుకమ్మని అలంకరించి, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ ఆడపడుచులు అందంగా ముస్తాబై చేసుకుని పండుగని జరుపుకుంటారని, ఈ పండుగకు ప్రకృతితో, భూమితో, జలముతో సంబంధం కలిగి మానవ అనుబంధాలను తెలిపే అద్భుతమైన పండుగను తెలిపినారు. ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ ,ముద్దపప్పు బతుకమ్మ వంటి పేర్లతో తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు ఒక నైవేద్యాన్ని సమర్పిస్తూ ఆడపిల్లలు జరుపుకునే పండుగను తెలిపినారు. ఆడపిల్లలు అత్తవారిండ్ల నుంచి కన్నవారిండ్లకు చేరుకుని అందంగా ముస్తాబై బతుకమ్మలను అందంగా అలంకరించి ఆటపాటలతో 9 రోజుల పాటు జరిపే తెలంగాణ ప్రధానమైన ఆడపడుచుల పండుగ బతుకమ్మ అని తెలిపినారు. ఈ పండుగ కులమత బేధాలు లేకుండా అందరిని కలుపుతూ ప్రజల్లో సహకార, సమన్వయ భావనను పెంపొందిస్తూ మనుషులకు ప్రకృతితో సంబంధాన్ని ఏర్పరిచే పండుగ బతుకమ్మ అని తెలిపినారు. తార కళాశాలలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఈ పండుగలో ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో బతకమ్మ సంబరాలను జరుపుకోవడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి అధికారి, ఇతర అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహనను పెంచే బాధ్యత యువతదే




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టంగా చేపట్టి అమలుపరుస్తున్న స్వచ్ఛతై సేవ వారు ఉత్సవాల్లో భాగంగా ఎన్ఎస్ఎస్ విభాగాలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వము సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకి ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని అమలుపరిచి స్వచ్ఛభారత్ పైన పరిసరాల పరిశుభ్రత పైన ప్రజల లో అవగాహన కల్పించుటకు వివిధ కార్యక్రమాలను చేపట్టి అమలు పరుస్తున్నదని తెలిపినారు అందులో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పరిసరాల పరిశుభ్రత యొక్క ఆవశ్యకత, అంటువ్యాధుల వల్ల వచ్చే సమస్యలు వంటి వాటిని ప్రజలకు తెలుపుతూ వారిలో అవగాహన కల్పించుటకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంత పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపినారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనేది అందరూ సమిష్టిగా కృషి చేస్తే సాధ్యమవుతుందని ప్రజలు దీనిని గమనించాలని అందరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొంటే కాలుష్యము లేనటువంటి సమాజాన్ని నిర్మించవచ్చునని అదేవిధంగా భవిష్యత్తు తరాలు ఆరోగ్యవంతమైన జీవితాలను గడపాలంటే మనమందరము పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ఇతరులకు దాని యొక్క ఆవశ్యకతను తెలిపినప్పుడే ఆరోగ్యా సహిత దేశాన్ని నిర్మించవచ్చునని తెలిపినాడు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎటువంటి అనారోగ్య పరిస్థితులు తెరిచేరకుండా మానవుల జీవన ప్రమాణం కూడా పెరుగుతుందని మనమందరము దీనిని గమనించి స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగం పంచుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ జోష్న ,డాక్టర్ వాణి, డాక్టర్ సదయకుమార్, డాక్టర్ సుమతి దేవి ,ఇతర అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్.

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మంగళవారం ఖరీఫ్ సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా జిల్లాలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు , వివో లు, టీఎస్ సీఎస్ చైర్మన్లు, సి ఈ ఓ లు, రైస్ మిల్లర్స్ మండల అధ్యక్షులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాల అనుసరిస్తూ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 387 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఐకెపి ద్వారా (101 ) కొనుగోలు కేంద్రాలు, ఫ్యాక్స్ ద్వారా (267) , డిఎం సివిల్ సప్లై (07) %ఖ్రీూ%-(12) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు జిల్లాలో సన్న రకం 44,534 హెక్టార్లలో సాగు చేసినట్లు,57,432 హెక్టార్లలో దొడ్డు రకం సాగు చేసినట్లు చెప్పారు . జిల్లాలో 04 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అక్టోబర్ మూడో వారం నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు 01 లక్ష గన్ని బ్యాగ్స్ అవసరం ఉంటాయని వివరించారు. 109 రైస్ మిల్లులకు గాను 66 మిల్లులను బ్లాక్లిస్టులో పెట్టడం జరిగిందని జిల్లాలో 43 మిల్లులకు మాత్రమే 01 లక్ష 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు వస్తుందని అంచనా వేశామన్నారు. ఇతర జిల్లాలకు 02 లక్షల 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించడం జరుగుతుందన్నారు. రవాణా సంబంధించిన విషయంలో సరిపడ వాహనాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, అన్నారు.ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని.ఆదేశించారు. ప్రభుత్వంహో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320హో సాదారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డి ఎం సివిల్ సప్లై హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డిసిఒ కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ డిగ్రీకళాశాలలో.అవగాహన సదస్సు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి బి ఎస్ సి ఎంపీసీ మరియు బి జెడ్ సి ప్రథమ సంవత్సర విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర హుస్సేన్ .మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కళాశాలలో గల వనరులను ఏ విధంగా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణాయుతమైన విద్య అత్యవసరమని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడంలో తమ కళాశాల అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్లు, గ్రంథాలయము, జిమ్, ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ మొదలైన అంశాల గురించి అధ్యాపకులు పవర్ పాయింట్ ప్రెసెంటషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, అకడమిక్ సమన్వయకర్త డాక్టర్ శరత్ రెడ్డి, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు, నరేందర్, డాక్టర్ నాగేందర్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ విశ్వనాథం, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వామనమూర్తి, సుధారాణి, నిదర్శిని, అంజయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కె పి హెచ్ బి లో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం


కూకట్ పల్లి అక్టోబర్ (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్, టి. హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ కు రఘునందన్ రావు (బీజేపీ ఎంపీ మెదక్ )మెడలో దండ వేశాడని కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ కోరికట్టిన బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు బలహీనవర్గాల జరిగిన మహిళా అవమానానికి మహిళలు టిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు కేటీఆర్ లు బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి ఓడిపోవడం జరిగింది ఓడిపోయిన సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర , రేష్మ 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ , మేకల మైకల్ లక్ష్మీనారాయణ నల్లికాంత్ , రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య , పొన్నం రజిత , జోజమ్మ , మారుతి , యమునా,సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాలు.

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు %ఖూచీ% సుజాత ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లోనే విద్యార్థులు బతుకమ్మలు తయారు చేసి సంబరాలు నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులలో పాఠశాలకు వచ్చి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను ఇలా భావితరాలకు అందచేయటం లో ప్రభుత్వ పాటశాల ఉపాధ్యాయుల కృషి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థులు, అమ్మ అద రాస పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ , ఉపాధ్యాయులు, ఆశ రాణి, సుజాత, రూప, స్వర్ణలత, శాంత, అరుణ జ్యోతి, రాజకుమారి,కృష్ణమాచారి, శంకర్ నారాయణ, ప్రమీల, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం



## రాత్రి సమయాలలో పెరుగు తింటున్నారా..?

రాత్రి సమయాలలో భోజనం తినే సమయంలో చాలామందికి కచ్చితంగా పెరుగన్నం లేకపోతే పెరుగు తినడానికే మక్కువ చూపుతూ ఉంటారు. అయితే ఇలా రాత్రిపూట పెరుగు తినడం వల్ల చాలా ప్రమాదమని కొంతమంది నిపుణులు తెలియజేస్తున్నారు. ఎక్కువగా పెరుగు తింటే కచ్చితంగా జలుబు చేస్తుందని లేకపోతే అధిక బరువు పెరుగుతారని చాలామంది అనుకుంటూ ఉంటారు. మరి కొంతమంది పెరుగు ఎక్కువగా తినడం వల్ల అవసరమైన పోషకాలు లభిస్తాయని దీంతో ఎక్కువ కాలం బతికేస్తారనే విధంగా కూడా చెబుతూ ఉంటారు. ముఖ్యంగా పెరుగులో క్యాల్షియం ,మెగ్నీషియం, విటమిన్స్ వంటివి ఉండడమే కాకుండా బ్యాక్టీరియాని కూడా చాలా సమృద్ధి చేస్తాయి. పెరుగు జీర్ణ వ్యవస్థని మెరుగుపరచడానికి మలబద్ధక సమస్యను సైతం తగ్గించడానికి కూడా ఉపయోగపడుతుంది. రోజు పెరుగు తీసుకోవడం వల్ల ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ మూత్రపిండాల వ్యాధులను సైతం అదుపులో ఉంచడమే కాకుండా రక్తంలో ఉండే గ్లూకోజ్లను తగ్గించి మరి సరఫరా చేస్తుండట. ఎవరైతే ఫిట్నెస్ బాడీని మెయింటైన్ చేయాలనుకున్నారో వ్యాయామం చేసిన తర్వాత ప్రతిరోజు ఒక గ్లాసు పెరుగుని తీసుకోవడం వల్ల ఇందులో ఉండే ప్రోటీన్ల ఫలితం వల్ల శరీరాకృతిని మార్చుకోవచ్చు. ప్రతిరోజు పెరుగు తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతున్నప్పటికీ రాత్రి సమయంలో మాత్రం పెరుగుని తినడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయట. ముఖ్యంగా పెరుగులో ఉండే టైరామైన్ కంటెంట్ నిద్ర పోనివ్వకుండా చేస్తుందట అలాగే నిద్రలేని సమస్యలను కూడా రావడానికి కారణమవుతుందట పెరుగు. కొంతమంది పెరుగు తినడం వల్ల దగ్గు జలుబు సమస్యలు అధికంగా వస్తాయి అలాగే ఇందులో ఉండే అధిక కొలెస్ట్రాల్ వల్ల కీళ్ల నొప్పులు కూడా వస్తాయట. ముఖ్యంగా జీర్ణ క్రియ శక్తి బలహీనంగా ఉన్నవారు రాత్రి సమయాలలో కర్డ్ రైస్ కాని పెరుగును కాని తినకపోవడమే మంచిది. మొత్తానికి రాత్రి సమయాలలో తినడం కంటే పగటిపూటే తినడం మంచిదని తెలుపుతున్నారు.

## నీళ్లు తక్కువగా తాగుతున్నారా..?

ప్రతిరోజు మన శరీరానికి అవసరమైనంత నీరు త్రాగాలి. తక్కువ నీరు తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ప్రతిరోజూ ఎక్కువ నీరు తాగాలని గుర్తుంచుకోవాలి. మనం తక్కువ నీరు తాగితే శరీరంలో కొన్ని అనారోగ్య సంకేతాలు కనిపిస్తాయి. వాటిలో ముఖ్యమైనది కిడ్నీలో రాళ్ల ప్రమాదం. ఇవి చిన్న చిన్న ఇసుక రేణువుల సైజు నుంచి చిన్న నిమ్మకాయ సైజు వరకు పెరిగే అవకాశం ఉంది. నీటి కొరత వల్ల మూత్రపిండాల్లో రాళ్లుగా మారతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, శరీరంలో నీరు లేనప్పుడు, మూత్ర పరిమాణం తగ్గుతుంది. మూత్రం శరీరంలో ఎక్కువగా కేంద్రీకృతమై ఉంటుంది. ఈ సాంద్రీకృత మూత్రంలో కాల్షియం, ఆక్సలేట్, యూరిక్ యాసిడ్ వంటి ఖనిజాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కారణమవుతాయి.



సకాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే, ఈ చిన్న స్ఫటికాలు పెద్ద రాళ్లుగా మారవచ్చు. దీని వల్ల విపరీత మైన నొప్పి, ఇతర సమస్యలను కలిగిస్తుంది. డీహైడ్రేషన్ వల్ల మూత్రం ఎక్కువసేపు అలాగే ఉండి.. దాని వల్ల స్ఫటికీకరణ ప్రక్రియ మొదలవుతుంది. కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటుంది. సకాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే, ఈ చిన్న స్ఫటికాలు పెద్ద రాళ్లుగా మారే ప్రమాదం ఉంది. మీరు తగినంత నీరు త్రాగితే, అది మూత్రంలో ఖనిజాలు, లవణాలను పలుచన చేస్తుంది. ఇది కిడ్నీలో రాళ్ల ఏర్పడే అవకాశాలను తగ్గిస్తుంది. అందువల్ల, ప్రతి రోజు తగిన మోతాదులో నీరు త్రాగటం చాలా ముఖ్యం. రోజంతా శరీరానికి కనీసం 8-10 గ్లాసుల నీరు అవసరమని నిపుణులు చెబుతున్నారు. తగినంత మొత్తంలో నీరు త్రాగడం వల్ల మూత్రం పలచబరుస్తుంది, మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పడే అవకాశాలను తగ్గిస్తుంది. కావున ఇన్ని సమస్యలకు మనం సరిగా నీళ్లు తాగకపోవడమే కారణం కాబట్టి, పుష్కలంగా నీటిని తాగితే అనేక అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టి ఆరోగ్యంగా జీవించవచ్చు.

## రోజుకో లవంగం ప్రయోజనాలు

మన వంటిట్లోనే అనారోగ్య సమస్యలను నియంత్రించే ఔషధాలు ఎన్నో ఉంటాయి. కానీ మనం అలాంటి ఔషధాలపై పెద్దగా దృష్టిసారించం. అలాంటి దినుసుల్లో లవంగాలకు చాలా ప్రాధాన్యత ఉంది. దీని రుచి ఘాటుగా ఉంటుంది. లవంగాలను మనం రోజూ తింటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీనిని ఆహారంలో రుచి, వాసనను జోడించడానికి ఉపయోగిస్తారు. ఇది వంటగదికే పరిమితం కాదు. లవంగాలు నాన్-వెజ్ వంటకాలకు, వెజ్ బిర్యానీకి రుచిని జోడించడానికి ఉపయోగిస్తారు. ఇది ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. లవంగాలలో ప్రొటీన్లు, ఐరన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, విటమిన్ సి, ఫైబర్, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-కె పుష్కలంగా ఉన్నాయి. రోజూ ఉదయాన్నే లవంగాలను తీసుకోవడం వల్ల అనేక శారీరక సమస్యలను అధిగమించవచ్చు.

చాలా మందికి ఆలస్యంగా భోజనం చేస్తుంటారు. అటువంటి వారికి ఆహారం తిన్న తర్వాత గ్యాస్ సమస్యలు వస్తాయి. గ్యాస్ సమస్యను అధిగమించేందుకు లవంగం ఔషధంగా పనిచేస్తుంది. గ్యాస్, మలబద్ధకం సమస్య నుండి బయటపడటానికి ఒక లవంగాన్ని నమిలి రసాన్ని తీసుకోవడం వలన గ్యాస్ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. మారుతున్న కాలంతో పాటు జలుబు వస్తుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఒక లవంగాన్ని నోటిలో పెట్టుకోండి. రోజూ లవంగాలు తినడం వల్ల జలుబు, గొంతు నొప్పి రాకుండా ఉంటాయి. ఆకలి వేస్తున్నా ఎక్కుసేపు ఉండటం వల్ల నోటి దుర్వాసన వస్తుంది. దీనిని దూరం చేయడానికి లవంగం చాలా ఉపయోగ పడుతుంది. నటి దుర్వాసన రాకుండా లవంగం నోటిలో వేసుకుని దాన్ని రసాన్ని సేవించడం వలన నోటి దుర్వాసన నుంచి విముక్తి కలుగుతుంది. పెరుగుతున్న బరువు నియంత్రించడానికి ఖచ్చితంగా లవంగం రెమెడీని ప్రయత్నించండి. ఈ పరిహారం చేయడానికి, ప్రతిరోజూ ఒక లవంగాన్ని నమలండి. ఇలా చేయడం వల్ల బరువు తగ్గవచ్చు. లవంగాలు తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. లవంగాలలోని నైజీరిన్ అనే పదార్థం ఇన్సులిన్‌ను పెంచడానికి పని చేస్తుంది.



## ఆ సమయంలో అధిక చెమటకు కారణం ఇదేనా?



హైపర్ హైడ్రోసిస్ గురించి విన్నారా..? విపరీతమైన చెమటలు పట్టే శారీరక స్వభావం కలిగి ఉన్నవారిలో ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. అదేం ప్రాణాంతకం కాదు కానీ ఇబ్బందిగా అనిపిస్తుంది. బయటి పరిస్థితుల్లో ఉన్నప్పుడు చెమటలు పట్టినా గాలివల్ల అవి ఆరిపోతుంటాయి. ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు అలా జరిగితే స్నానం చేసేస్తారు. కానీ ఆఫీసుల్లోనో, మీటింగుల్లోనో పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో అలా జరిగితే ఏం చేస్తారు?.. ఇక భరించాల్సిందే. కానీ చాలా కాలం అదే కొనసాగితే దుర్వాసన వెదజల్లే పరిస్థితి వస్తుంది. అధిక చెమటలకు దుర్గంధం తోడైతే 'బ్రొమిడోసిస్' అనే బ్యాక్టీరియా డెవలప్ అవుతుందని, ఇది 'హైపర్ హైడ్రోసిస్' వ్యాధికి దారితీస్తుందని చర్మవ్యాధి నిపుణులు చెప్తున్నారు. చెమటలోని లవణీయతకు బ్యాక్టీరియా తోడైతే దుర్గంధం పెరుగుతుంది. ఇదే హైపర్ హైడ్రోసిస్ వ్యాధికి దారితీస్తుంది. అయితే కొందరు చిన్న సమస్యే అనుకని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఎక్కువసార్లు స్నానం చేయడంవల్ల, అనుకూలంగా ఉండే దుస్తులు ధరించడంవల్ల ప్రాబ్లం క్లియర్ అవుతుందని మరికొందరు భావిస్తుంటారు. కానీ ఇది సరైన పరిష్కారం కాదని, వ్యాధికి గల మూలకారణాలను నివారించడమే మంచిదని చర్మవ్యాధి నిపుణులు చెప్తున్నారు. విపరీతమైన చెమటలతో వచ్చే దుర్గంధాన్ని పోగొట్టుకోవడానికి మెడికేటెడ్ సోప్స్, లోషన్స్, పౌండర్లు, సెంట్లు వాడుతుంటారు కొందరు. ఇవి కూడా పర్మినెంట్ సొల్యూషన్ కాదు. పైగా హైపర్ హైడ్రోసిస్‌ను నిర్లక్ష్యం చేస్తే క్రమంగా ఎర్రటి లేదా నీలం రంగు చెమటతో కూడిన 'క్రోమిడ్రోసిస్' అనే వ్యాధికి దారితీయవచ్చు. కొన్నిసార్లు అసలుకే చెమలు పట్టకపోవడం అనే 'ఎన్ హైడ్రోసిస్'కు కారణం కావచ్చు. ఇది చెమటలు పట్టడంవల్ల కలిగే ప్రయోజనాలను అడ్డుకుంటుంది. అందుకే దుర్వాసనతో కూడిన అధిక చెమటలు పట్టే పరిస్థితిని ఎదుర్కొనే వారు వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది. ఇక చెమటలు పట్టినప్పుడు బయటకు రాకపోయినా, అధిక చెమటలు పట్టినా, అసలుకే పట్టకపోయినా కూడా ప్రమాదమే. ఒక సాధారణ స్థాయిలో చెమటలు పట్టడమే మానవ ఆరోగ్యానికి మంచిది. చెమటలు పట్టి శరీరం నుంచి బయటకు వెళ్లడానికి అవసరం అయిన స్వేద గ్రంథులు లేకపోతే 'మిలియేరియా' అనే వ్యాధి వస్తుందని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. ఈ పరిస్థితిలో శరీరంపై చెమట గుల్లలుగా మారుతుంది. ఉష్ణోగ్రతలు పెరిగితే లేదా వేసవిలో చెమట పొక్కులు రావడం, మంటగా అనిపించడం జరగవచ్చు. చేతుల పైభాగంలో, ఛాతీమీద పొట్టమీద పొక్కులకు దారితీయవచ్చు. కాస్త తేమ లేదా తడి ఉండే అవకాశమున్న శరీర భాగాల్లో ముఖ్యంగా గజ్జలు, పాదాల వ్రేళ్ల మధ్య, చంకల్లో అధిక చెమటవల్ల ఫంగస్ డెవలప్ అవుతుంది. ఈ క్రమంలో పరిశుభ్రత పాటించకపోతే 'ఆస్పర్జిల్లస్' అనే ఫంగస్ వ్యాపించి చెవులు, చర్మం, ఊపిరితిత్తుల్లో సమస్యలకు దారితీయవచ్చు.

## ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలా..?

ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనే ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అనుకోకుండా శారీరక, మానసిక ఇబ్బందులు సంభవిస్తుంటాయి. అయితే వీటికి చాలా వరకు ఎవరికి వారే కారణం అవుతుంటారని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా జీవన శైలిలో ప్రతికూల మార్పులు, పోషకాహార లోపాలు, క్షణం తీరికలేని పని పరిస్థితులు, నిరంతర ఆందోళనలు, సమయానికి తినకపోవడం, ఫిజికల్ యాక్టివిటీస్‌కు దూరంగా ఉండటం వంటివి ఇందులో భాగంగా ఉంటున్నాయి. ఇవి సహజంగానే ఆరోగ్యాన్ని, ఆనందాన్ని దూరం చేస్తుంటాయి. కాగా ప్రస్తుతం ఈ సమస్యలను ఎదుర్కొంటున్నవారిలో ఎక్కువ మంది గృహిణులే ఉంటున్నారని నిపుణులు చెప్తున్నారు. జీవితంలో సంతోషంగా ఉండాలంటే కొన్ని సమస్యలను దూరం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు నాలుగు విషయాలపై దృష్టి పెట్టాలని చెప్తున్నారు. అలాంటి వాటిలో ఫిజికల్ యాక్టివిటీస్, క్వాలిటీ స్లీప్, మెడికల్ టెస్టులు, సరైన పోషకాహారం వంటివి ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా అమలు చేస్తే అనేక వ్యాధులను నివారించవచ్చునని, శరీరంలో వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం కాకుండా అడ్డుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అలాగే మానసిక వికాసానికి, ఫిజికల్ ఫిట్‌నెస్‌కు కూడా ఇవి చాలా ముఖ్యం.



ఫిజికల్ యాక్టివిటీస్ : ఇంటి పనుల్లో, కుటుంబ బాధ్యతల్లో నిమగ్నమవుతూ ఇప్పటికీ మహిళలు తమను తాము నిర్లక్ష్యం చేసుకుంటున్నవారు చాలా మందే ఉంటున్నారు. సమయానికి తినకపోవడంతోపాటు శారీరక వ్యాయామాలకు దూరంగా ఉండటం వారిలో అనారోగ్యాలకు కారణం అవుతోంది. కాబట్టి క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయని, బీపీ, మధుమేహం, గుండె జబ్బుల రిస్క్ తగ్గుతుందని చెప్తున్నారు. వారానికి కనీసం 4 నుంచి 5 రోజులు ప్రతిరోజూ 30 నుంచి 60 నిమిషాలు వ్యాయామాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకు తగిన ఆహార నియమాలు పాటించాలి.

క్వాలిటీ స్లీప్ : ఆధునిక జీవనశైలిలో మహిళలను వేధిస్తున్న మరో సమస్య నిద్రలేమి లేదా నాణ్యమైన నిద్రలేకపోవడం. రకరకాల ఆలోచనలు, ఆందోళనలు, ఆర్థిక ఇబ్బందులు ఇందుకు దారితీస్తున్నాయి. కుటుంబంలో ఇతరులకు అనారోగ్యాలు వంటి సందర్భాలు కూడా గృహిణులను ఎక్కువగా కృంగదీస్తున్నాయి. కుటుంబంలోని ఎవరికి అనారోగ్యం చేసినా మహిళలు ఎక్కువగా ఆందోళన చెందుతున్నారని నివేదికలు పేర్కొంటున్నాయి. దీని కారణంగా వారు నాణ్యమైన నిద్రకు దూరం అవుతున్నారు. చివరకు అనారోగ్యాల బారినపడుతున్నారు. సమస్యలు సహజమే. కానీ ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందనే విషయం కూడా గుర్తుంచుకుంటే ఆందోళనలు దూరం అవుతాయని, తద్వారా నాణ్యమైన నిద్ర సాధ్యం అవుతుందని నిపుణులు చెప్తున్నారు.

మెడికల్ టెస్టులు : చాలా మంది గృహిణులు తమకు వచ్చే శారీరక సమస్యలను చిన్నవిగా భావించి పట్టించుకోరు. చివరికి అవి పెద్ద అనారోగ్య సమస్యలుగా మారుతుంటాయని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. క్యాన్సర్లు, లివర్ సమస్యలు, మధుమేహం వంటివి పెరిగిపోవడానికి వాటిని ప్రాథమిక దశలో గుర్తించకపోవడమే కారణం అవుతోంది. కాబట్టి శరీరంలో ఏవైనా అనారోగ్య సూచనలు వారానికి మించి కనిపిస్తే వాటి నిర్ధారణకోసం మెడికల్ టెస్టులు చేయించుకోవాలని, తద్వారా ఏదైనా సమస్య ఉంటే అది పెరగకముందే నివారించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

పోషకాహారంపై ఫోకస్ : గృహిణులు చేసే పొరపాట్లలో సరైన పోషకాహారం తీసుకోవడం కూడా ఒకటి. ఇంటిల్లిపాది రుచికరమైన వంటకాలు చేసి పెట్టడం, కుటుంబాన్ని చూసుకోవడం, పనులు చక్కబెట్టడం ఇవన్నీ సక్రమంగా చేస్తున్న మహిళలు తాము మాత్రం సమయానికి తినడం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. కొందరు సమయానికి తింటున్నా సరైన పోషకాలు లేని ఆహారం తీసుకోవడం చివరికి వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. కాబట్టి ఈ విషయాలపై ఫోకస్ పెట్టాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, అప్పుడే ఆరోగ్యంగా, ఆనందంగా జీవించడం సాధ్యం అవుతుందని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు.

## ఈ చెట్టు ఉంటే చాలు ఎలాంటి వ్యాధులు రావు

ప్రకృతి చాలా ఔషధాలను నార్మల్ గానే అందిస్తుంది. ఎన్నో మొక్కల్లో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. సరిగా వాడటం తెలియాలి కానీ ఇంటి వెనకాల పెరట్లోనే ఎన్నో రోగాలకు చెక్ పెట్టే మొక్కలు ఉంటాయి. ఆయుర్వేదం చేసే గొప్ప పని ఇదే. ఇంటి ముందు ఉన్న తులసికి పూజ చేస్తారు. ఇదే తులసిలో చెప్పలేనన్ని ఔషధ గుణాలు ఉన్నాయి. మందారం, గులాబీ, తులసి, ఉసిరి ఇలా చాలా చెట్లతో ఎన్నో సమస్యలకు నార్మల్‌గా చెక్ పెట్టవచ్చు. అయితే ఇప్పుడు ఉసిరి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. ఉసిరిలో చాలా రకాల ఔషధ గుణాలున్నాయి. రోజుకో యాపిల్ తినలేని వారు ఒక ఉసిరి తింటే చాలు అంటారు పెద్దలు. అయితే కాయలు మాత్రమే అనుకోవద్దు. ఎందుకంటే ఉసిరి ఆకులతో కూడా శరీరానికి ఎన్నో బెనిఫిట్స్ అందుతాయి. ఎన్నో రకాల వ్యాధుల నయం చేయడంలో ఉసిరి ఆకులుది బెస్ట్ మెడిసిన్ అనిపించుకున్నాయి. ప్రమాదకర హెపటైటిస్ వంటి వ్యాధులకు కూడా ఉసిరాకుతో చెక్ పెట్టవచ్చు అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ఉసిరి ఆకులు చాలా వగరుగా ఉంటాయి. కాస్త తీపి రుచి కూడా మిళితం అవుతుంది. ఆయుర్వేదం ప్రకారం మన శరీరంలో 3 రకాల దోషాలు ఉంటాయట. వాత, పిత్త, కఫ వంటి దోషాలు ఉంటాయి. ఈ దోషాలకు విరుగుడు ఉసిరి ఆకు అని సలహా ఇస్తున్నారు నిపుణులు. ఉసిరి ఆకులు పప్పు వంటి వాటిల్లో వేసుకొని వండుకోవచ్చట. ఇక పొడిలాగా మార్చి కూడా ఉపయోగించవచ్చు. బ్లడ్ డిజార్డర్స్, ఇన్ఫ్లమేషన్, మలేరియా, యూరినరీ ట్రాక్ట్ ఇనెఫెక్షన్ వంటి 120 వ్యాధుల చికిత్సలో ఈ ఉసిరిని వాడుతున్నారు. కేవలం ఉసిరి ఆకుల వల్ల కూడా ఎన్నో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు అన్నమాట. ఉసిరి ఆకుల పొడి తీసుకుంటే.. కడుపులో అల్సర్ సమస్య నుంచి దూరంగా ఉండవచ్చు. ఉసిరి ఆకుల్లో ఉండే యాంటీ-ఆక్సిడెంట్, యాంటీ-వైరల్ లక్షణాల వల్ల లివర్ డ్యామేజ్ నుంచి కూడా దూరంగా ఉండవచ్చు. అలానే లివర్ ఫంక్షనింగ్ కు మెరుగు అవడానికి



తోడ్పడుతుంది ఉసిరి. ఉసిరిలోని పోషకాలు.. కాలేయ కణాలను ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో సహాయం చేస్తాయి. ఉసిరి ఆకుల పొడిని తీసుకోవడం వల్ల దగ్గు, కఫం, జ్వరాల వంటి నుంచి తప్పించుకోవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.

# సినిమా




## ‘స్వాగ్’లో రుక్మిణీదేవిగా రీతు వర్మ

అందం, ప్రతిభ గల అతి తక్కువ మంది తెలుగు హీరోయిన్స్ లో ఒకరు రీతు వర్మ. పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులను దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది రీతు వర్మ. ఫిలింమేకర్స్ లో ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్ గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ స్వాగ్ తో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది.స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి పాత్రలో రీతు వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్ లో రీతు వర్మ క్యారెక్టర్ హైలైట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ..మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్క్రీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. హాట్ స్టార్ కోసం ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రీతు వర్మకు ఈ సిరీస్ డిజిటల్ డెబ్యూ కానుంది. శ్రీ విష్ణు హీరోగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో దర్శకుడు హసిత్ గోలి రూపొందించిన స్వాగ్ మూవీ అక్టోబర్ 4న థియేటర్స్ లోకి రానుంది.

## యూనివర్సల్ కాన్సెప్ట్‌తో జిగ్రా

సినిమాకు భాషతో, హద్దులతో సంబంధం లేదు. అందుకు ఉదాహరణగా నిలుస్తోంది ‘జిగ్రా’ మూవీ. ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంపై బాలీవుడ్‌లో మంచి అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ అంచనాలు దక్షిణాదికీ వ్యాపించనున్నాయి. మంచి సినిమాలకు తన వంతు మద్దతు తెలియజేసే హీరో రానా దగ్గుబాటి ఈ సినిమాను తెలుగులో విడుదల చేయటానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్ మెంట్ ద్వారా రానా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా హిందీ ట్రైలర్ విడుదలై అంచనాలను పెంచిన సంగతి తెలిసిందే. కాగా తెలుగు ట్రైలర్‌ను హీరో రామ్‌చరణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్మ ప్రొడక్షన్స్ సి.ఇ.ఒ అపూర్వ మెహతా మాట్లాడుతూ, ‘ప్రతిష్టాత్మక చిత్రమైన బాహుబలి, ఘాజి ఎటాక్ వంటి సినిమాలతో ధర్మ ప్రొడక్షన్స్‌తో రానా దగ్గుబాటికి మంచి అనుబంధం ఏర్పడింది. ఇప్పుడు ‘జిగ్రా’ తెలుగు విడుదల కోసం రానాతో, ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థతో చేతులు కలపటం గర్వంగా ఉంది. దేశ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులకు మంచి సినిమాలను అందించాలనే మా అంకితభావం మరోసారి దీంతో స్పష్టమవు తోంది. తెలుగు ప్రేక్షకులకు సుపరి చితురాలైన ఆలియా భట్‌తో పాటు వేదాంగ్ రైనా అద్భుతమైన నటన ప్రేక్షకులకు ఓ గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించ నుంది. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా బ్రహ్మాండంగా విడుదల చేయటానికి సమాయత్తమవుతున్నాం’ అని తెలిపారు.





## రాంచరణ్ ఫ్యాన్స్‌కు పండగే


### గేమ్ ఛేంజర్ రా మచ్చా మచ్చా లిరికల్ వీడియో సాంగ్

రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ రా మచ్చా మచ్చా ప్రోమో నెట్టింట వైరల్ అవుతుండగా.. తాజాగా లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. రాంచరణ్ స్టైలిష్ డ్యాన్స్‌తో అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇవ్వబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఎస్ థమన్ చెప్పినట్టుగా ఈ సాంగ్‌తో రాంచరణ్ అభిమానులను థ్రిల్ చేయడం పక్కా అని తెలిసిపోతుంది. గేమ్ ఛేంజర్ నుంచి ఇప్పటికే విడుదల చేసిన జరగండి జరగండి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 20న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సందడి చేయనున్న గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో కథానుగుణంగా రాంచరణ్ తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.

## నెట్‌ఫ్లిక్స్‌లోనూ అదే దూకుడు

### టాక్ ఆఫ్ ది టౌన్‌గా నాని సరిపోదా శనివారం..!

న్యాచురల్ స్టార్ నాని ఇటీవలే సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ వసూళ్లు రాబట్టింది. కాగా ఓ వైపు ఈ సక్సెస్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు కొత్త సినిమాల షూటింగ్స్‌తో బిజీగా మారిపోయాడు నాని. కాగా థియేటర్లలో అందరినీ ఇంప్రెస్ చేసిన ఈ చిత్రం సెప్టెంబర్ 26న నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిందని తెలిసిందే. ముందుగా ఊహించినట్టుగానే సరిపోదా శనివారం డిజిటల్ ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. సినిమాను థియేటర్లలో మిస్సయిన మూవీ లవర్స్, ఫ్యామిలీ ఆడియెన్స్ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రాన్ని ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారని తాజా వార్త క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇటీవలే సరిపోదా శనివారం నుంచి జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన (ఓఎస్‌టీ) ఒరిజినల్ సౌండ్ ట్రాక్‌ను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయగా.. ఇతర భాషల్లో %ాబతీఋం ాఘబతీఋఎ% టైటిల్‌తో విడుదల చేశారు. ఈ మూవీలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటించగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య (%ాజీ ాబతీఋష్ట్ర%) కీలక పాత్రలో నటించాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు.







## పిలక-గిలకగా సప్తగిరి, బ్రహ్మానందం

### మంచు విష్ణు కన్నప్ప నయా లుక్ వైరల్

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఇక కన్నప్పలో కీలక పాత్రధారులుగా న్ను తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ పాత్రలకు సంబంధించిన పోస్టర్లను కూడా విడుదల చేశారు. ఈ స్టిల్స్ ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి బ్రహ్మానందం, సప్తగిరి లుక్ షేర్ చేశారు. ఇందులో పిలక-గిలక పాత్రల్లో కనిపించబోతున్నట్టు తెలియజేశారు. కన్నప్పలో ఈ ఇద్దరు కామెడీతో నవ్వించబోతున్నారని తాజా లుక్ చెబుతోంది. చేపకు ఈత, పులికి వేట, కోకిలకు పాట నేర్పిన గుగ్గురువులు, అడవికే పాఠాలు చెప్పడానికి వస్తే.. అంటూ ఇచ్చిన క్యాప్షన్ ఆసక్తిని పెంచుతోంది. కన్నప్పలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, %ూఋ జుత్‌వతీఖఅఎవత్% బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలిసారి పాన్ ఇండియా మార్కెట్‌పై ఫోకస్ పెట్టడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# కె పి హెచ్ బి లో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం



కూకట్ పల్లి అక్టోబర్ (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్, టి. హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ కు రఘునందన్ రావు (బీజేపీ ఎంపీ మెదక్ )మెడలో దండ వేశాడని కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ కోరికట్టిన బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు బలహీనవర్గాల జరిగిన మహిళా అవమానానికి మహిళలు టిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు కేటీఆర్ లు బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి ఓడిపోవడం జరిగింది ఓడిపోయిన సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర , రేష్మ 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ , మేకల మైకల్ లక్ష్మీనారాయణ నల్లికాంత్ , రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య , పొన్నం రజిత , జోజమ్మ , మారుతి , యమునా,సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**– వేడుకలకు హాజరైన ఎంఈఓ శంకర్**




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావి భారత పౌరులైన విద్యార్థులకు అందించాలని ఉద్దేశంతో ప్రతి పాఠశాలలో కూడా బతుకమ్మ సంబరాలను జరపడం సంతోషకరమని అన్నారు. భారతీయ సంస్కృతిలో అనేక రకాల పండుగలు జరుపుతున్నప్పటికీ పూల ద్వారా జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రామకోటయ్య, ఉపాధ్యాయులు సంతోష్, సందీప్ కుమార్, శ్రీనివాసరావు, తాజుద్దీన్, గోపాల్, సుమలమ్మ, జ్యోతిర్మయి,నరేందర్, నవీన్ చంద్ మరియు సిఆర్పి నిరంజన్ చారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కి వినతి



కూకట్ పల్లి అక్టోబర్ 01 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటాను నియెాజకవర్గంలో కార్పొరేటర్లతో కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను సత్వరం ప్రాజెక్ట్ విభాగం అధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణ పనులు చేపట్టాలి. వసంతనగర్ నుంచి గోకుల్ మీదుగా హైటెక్ సిటీ కీ వెళ్లేదారిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, మూసపేట ఆంజనేయనగర్ నుంచి కైత్లాపూర్ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి కోరారు రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని అసలే వర్షాకాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డివిజన్ ల వారీగా కార్పొరేటర్ల తో మాట్లాడిన కమిషనర్ సమస్యలను పరిష్కరిస్తమని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్స్ కు డిసెంబర్ వరకు పేమెంట్స్ పూర్తి అయ్యాయి .. డివిజన్లలో జరిగే పనుల విషయంలో నాణ్యత విషయమై కార్పోరేటర్స్ దృష్టి పెట్టాలని కమిషనర్ అమ్రపాలి సూచించారు.. కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, సబేహా గౌసుద్దీన్, మాధవరం రోజా రాణి, పి.శిరీషా, మహేశ్వరీ శ్రీహరి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గున్నారు.

# నాగారం మున్సిపాలిటీ ఇంచార్జీ కమీషనర్ గా నాగమణి...

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కమీషనర్ ఇంచార్జీ గా ధమ్మాయిగూడ కమీషనర్ నాగమణి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్బంగా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,మున్సిపాలిటీ అధికారులు పూల బొకే అందించి స్వగతం పలికారు.



# ప్రశాంత్ నగర్ బస్ ప్రాంగణంలో దివ్యాంగుల బస్సు పాస్ కౌంటర్ ప్రారంభం

కూకట్ పల్లి అక్టోబర్ 01(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ బస్ ప్రాంగణంలో దివ్యాంగులకు బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటుకై కూకట్ పల్లి డిపో మేనేజర్ డి.హరి ని సీపీఐ కార్యకర్తలు డయల్ యువర్ డియం కౌంటర్ ను ఏర్పాటు చేయాలని కోరగా . కూకట్ పల్లి డిపో డి.యం స్పందించి ఉన్నతాధికారులను సంప్రందించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్టోబర్ 1 మంగళవారం రోజున దివ్వయాంగుల బస్సుపాస్ కౌంటర్ ను ప్రారంభించరు మొదటి బస్సుపాసును యం.శివ కి అందజేసారు . ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ మరియు యూనిట్ సెక్రటరీలు యం. డి. ఇక్బాల్ కె. మోనోచారి యం. డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# సి బి ఎస్ ఇ క్లస్టర్ 7 ఛాంపియన్షిప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఆది రిత్విక్, అర్మాన్ ఖాన్, వైభవ్ సాయి



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 డివిజన్ పరిధిలోని పద్మ నగర్ ఫేస్ టు రింగ్ రోడ్ సమీపంలో కే కే ఆర్ బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ జి సురేంద్ర సపోర్టింగ్ కోచస్ సిద్ధార్థ, రేవంత్ ఆధ్వర్యంలో ఎస్, ఆది రిత్విక్, అర్మాన్ ఖాన్, ఎన్ వైభవ్ సాయి శిక్షణ తీసుకుంటున్నారు వీరు గుంటూరులో జరిగిన సి బి ఎస్ ఇ క్లస్టర్ 7 ఛాంపియన్షిప్ పోటీలలో అండర్ 14 లో ఎస్ ఆది రిత్విక్, అండర్ 19 లో అర్మాన్ ఖాన్, మరియు ఎన్ వైభవ్ సాయి గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా మధ్యప్రదేశ్ ఇండోర్లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ నుండి ఎంపిక అవడం జరిగింది. ఈ సందర్భంగా కేకేఆర్ బ్యాట్మెంటన్ హెరీనా వ్యవస్థాపకులు అయినా కళ్యాణ్ రవి కిరణ్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ సాధించిన విజేతలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక బిజెపి మేడ్చల్ జిల్లా మోర్చా అధ్యక్షులు కట్టా కుమార్ విచ్చేశాను. ఈ కార్యక్రమంలో సుధీర్ సునీల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యం ,ప్రశాంత ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది

**– పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ**



కూకట్ పల్లి అక్టోబర్ 01 (వాస్తవ తెలంగాణ )కూకట్ మునిసిపల్ హైదర్ నగర్ డివిజన్ కిందికుంట పార్క్ లో భాగ్య నగర్ గ్యాస్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో సి ఎస్ ఆర్ ఫండ్ రూ. 15 లక్షల 35 వేల రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలు ను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ,భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాంమోహన్ రావు , భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ డైరెక్టర్ కమర్షియల్ దనుత తో కలిసి ప్రారంభించిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకమైన దసరా పండుగ శుభాకాంక్షలు

**–: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి అక్టోబర్ 01 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ . తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద పండుగ అయిన బతుకమ్మ, దసరా ఉత్సవాలు ముందుగా మొట్టమొదటిగా కూకట్ పల్లి లో ప్రారంభం కావడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర మొత్తంలో కూకట్ పల్లి లోని గొప్పగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడంలో కూకట్ పల్లి మహిళలు ముందుంటారన్నారు పండగ ఉత్సవాలకు ఎలాంటి లోటు లేకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన మున్సిపల్ సిబ్బందిని రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే సమయంలో ఈ పది రోజులు పాటు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మెయిన్ రోడ్డు గుండా వరద కాలువ నిర్మాణం సరైందే... మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్) మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో వరదలు కాలనీలను ముంచెత్తడం తో ముంపు కాలనీలు జేఏసీ గా ఏర్పడి సమాన్య పరిష్కారా దిశగా పలు పార్టీలకూ, నాయకులకూ అర్జిలతో , నిరసనలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగానే మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రెష్ యాదవ్ కూ నాగారం మున్సిపాలిటీ పూర్తీ పటం తో సమస్యా నూ వివరించగా... వర్షాల కారణంగా వచ్చే వరదలను మళ్లించేందుకు మెయిన్ రోడ్డు గుండా కాలువ నిర్మాణం సరైందే అని వజ్రెష్ యాదవ్ తెలిపారు. ఇందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని వజ్రేష్ తెలిపారు. అని కాలనీల జేఏసీ అద్యక్షులు,మారుయు జయకుమార్, కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి అక్టోబర్ 01(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మునిసిపల్ అల్విన్ కాలనీ డివిజన్ ఫేస్ 1 లో పదహారు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించరు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బి.వెంకటేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, కుమారచారి, రఘు, కె.వెంకటేశ్వర్లు, మస్తాన్ వాలి, సంతోష్ బిరాదర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో కళాశాల విద్య అత్యంత కీలకమని అన్నారు. భవిష్యత్తుకి పునాదివేసే కళాశాల విద్యను శ్రద్ధతో అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల అభివృద్ధి గతంలో సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించామని గుర్తు చేశారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా కళాశాలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎస్ అగర్వాల్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ఇప్పటికే ప్రాణాలు చేతుల్లో పెట్టుకుని పోరాటం చేస్తుంటే ఇప్పటి పరిమితి 30టన్నులు ఉన్న పెర్నెస్ స్థాయి 200 టన్నులకి పెంచాలని చూస్తుందని.దీనిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా మనోహరబాద్ మండల పరిధిలోని రంగాయపల్లి గ్రామస్థులు కలెక్టర్ రాహుల్ రాజ్ కి మంగళవారం నాడు పిర్యాదు చేశారు ఇబ్బందులతో ప్రాణాలు చేతిలో పట్టుకొని ఎన్నో పోరాటాలు చేస్తుంటే ఉన్న శబ్ద,వాయు,వాటర్ కాలుష్యం రెట్టింపు చర్యలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు.కాలుష్య పరిశ్రమ నుంచి ముక్తి కల్పించండి అని సోమవారం ఎమ్ఎస్ అగర్వాల్ పరిశ్రమ ఎదుట గ్రామస్థులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే.కాగా నేడు దాని పరిమితి పెంచడానికి జరుగుతున్న ప్రయత్నాలు ఆపాలని అసలు ఆ పరిశ్రమ లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేశారు.



# మున్సిపల్ చైర్మన్ ను విమర్శించుకోవడం మానుకోవాలి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్ గా పని చేసిన రాఘవేందర్ గౌడ్ సరైన సమయానికి రాకపోవడమే కాక సమయానికి వస్తున్న మరో నలుగురు మహిళా కౌన్సిలర్లతొ ఆలస్యంగా వారితో రావడమే కాక మహిళ చైర్ పర్సన్ పై విమర్శించడం మంచిది కాదని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామి%శీ%ద్ల జ్యోతి కృష్ణ తెలిపారు ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ సమావేశానికి 55 నిమిషాలు ఆలస్యంగా రావడమే కాక ప్రజల తరఫున మాట్లాడే వారైతే సరియైన సమయానికి వచ్చి ప్రజా సమస్యలను ఎందుకు చర్చించడం లేదని ఆమె విమర్శించారు దొంగతనంగా దొంగ ఓటు వేసి చైర్మన్ అని చెప్పుకుంటున్న వ్యక్తి అని అనడం తనకు తీవ్రంగా బాధ వేసిందని దీనిపై మాజీ చైర్మన్ పై పరువు నష్టం దావా వేయనున్నట్లు ఆమె చెప్పారు చట్టపరంగా సభ్యుల ఆమోదంపై చైర్మన్ అయ్యానని మహిళ చైర్మన్ అయ్యారన్న అక్కసితో లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు నాలుగు సంవత్సరాల అనుభవమున్న వ్యక్తిని చెప్పుకుంటూ ఎజెండా అంశాలను ఎప్పుడైనా ప్రస్తావించావా సమావేశంలో చర్చించావా అంటూ విమర్శించారు ప్రజలకు ఉపయోగపడే సమస్యనైనా సమావేశంలో చర్చించావా అంటూ ఆమె విమర్శించారు తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగు మీటింగ్లకు ఎప్పుడైనా సరైన సమయానికి హాజరయ్యావా అంటూ విమర్శిస్తూ ఐదవ సమావేశానికి 55 నిమిషాలు ఆలస్యంగా వచ్చి మమ్మల్ని ప్రశ్నిస్తావా అంటూ విమర్శించారు నీవు సరైన సమయానికి వచ్చి ప్రజా సమస్యలను సమావేశంలో మాట్లాడతావని 55 నిమిషాలు వేచి చూసామని చెప్పారు సమావేశానికి సరైన సమావేశానికి వచ్చి ప్రశ్నించాలని తెలిపారు ప్రజా సమస్యలను పై చర్చించాలనుకుంటే మున్సిపల్ కమిషనర్ కు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని లేఖ ఇస్తే తాము నీవు సూచించిన సమయానికి తేదీకి సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు

# ప్రతిభ విద్యానికేతన్ లో బతుకమ్మ సంబరాలు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం మంగళవారం ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ఆవశ్యకతను వివరిస్తూ పలు కార్యక్రమాలను ఉత్సాహపరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థి బృందం పాల్గొన్నారు.



# వావిలాల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం వావిలాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. బాలికలు తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పాఠశాల పెట్టి ఆటపాటలతో అలరించారు. బతుకమ్మ నేపథ్యాన్ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీని అధికారంలోకి తీసుకు రావడం లక్ష్యంగా పనిచేద్దాం

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేద్దామని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్లోని సాయి నగర్ లో పార్టీ సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలకు కృషి చేయాలని చెప్పడ్డారు. కార్యక్రమంలో భారతీయ డివిజన్ అధ్యక్షుడు నంగారెడ్డి పాల్గొన్నారు.



# జిన్నారం తాసిల్దార్ కు వినతి పత్రం

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం ఎదుట సర్వే చేసి కడీలు పాతడంతో గ్రామ ప్రజలు పెద్దలు రాజకీయలకు అతీతంగా సోమవారం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. శివాలయం ఎదురుగా పాతిన కడీల గురించి వివరించారు మరలా ఒకసారి సర్వే నిర్వహించి గ్రామస్తులకు సహకరించాలని గ్రామ పెద్దలు, ప్రజలు కోరారు. తాసిలూర్ మాట్లాడుతూ. వారం రోజుల్లో సర్వే నిర్వహించి గ్రామ ప్రజలకు సహకరిస్తామన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు.



సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు కళాశాల సిబ్బంది మహిళలు తో కలిసి బతుకమ్మ సంబరాలను మీరు వీరంగా పూలతో బతుకమ్మను పేర్చి కళాశాల ఆవరణలో ఆడారు. బతుకమ్మ పండుగ అంటే ఆడవారికి చాలా సంతోషకర దినమని ప్రిన్సిపల్ అరుణ భాయి తెలిపారు. బీద పల్లెటూర్లలో బతుకమ్మలు అంటే ఆశ జనకంగా చూస్తారని ఆమె ఆరోపించారు సంగారెడ్డి పట్టణంలో మాట్లాడుతూ. విద్యార్థులకు పండగలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. చదువుకునే విద్యార్థులకు కూడా బతుకమ్మ పండుగ ఆవశ్యకత తెలివాలని అరణబై తెలిపారు.


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు.

సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు కళాశాల సిబ్బంది మహిళలు తో కలిసి బతుకమ్మ సంబరాలను మీరు వీరంగా పూలతో బతుకమ్మను పేర్చి కళాశాల ఆవరణలో ఆడారు. బతుకమ్మ పండుగ అంటే ఆడవారికి చాలా సంతోషకర దినమని ప్రిన్సిపల్ అరుణ భాయి తెలిపారు. బీద పల్లెటూర్లలో బతుకమ్మలు అంటే ఆశ జనకంగా చూస్తారని ఆమె ఆరోపించారు సంగారెడ్డి పట్టణంలో మాట్లాడుతూ. విద్యార్థులకు పండగలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. చదువుకునే విద్యార్థులకు కూడా బతుకమ్మ పండుగ ఆవశ్యకత తెలివాలని అరణబై తెలిపారు.




# హెూంగార్డులంటే అంతా చులకన మాజీ మంత్రి హరీష్ రావు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్నటువంటి పోలీసుల ఆధిపత్యం ఎక్కువగా జరుగుతుందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. హెూంగార్డు లాంటి అధికారులకు చులకనగా ఉందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. కొండాపూర్ మండల్ మల్కాపూర్ పెద్ద చెరువులో భవనం కూల్చివేతలో గాయపడిన హెూంగార్డు గోపాలను హైదరాబాదులోని ఆసుపత్రిలో మంగళవారం పరామర్శించారు. ప్రమాదం జరిగి ఐదు రోజులైనా ఒక పోలీసు ఉన్నత అధికారి కూడా ఎందుకు పరామర్శించలేదని విమర్శించారు. హెూంగార్డులకు చికిత్స కోసం లక్ష రూపాయల సాయాన్ని అందించారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఏది ఏమైనా వినాశనానికి విపరీత బుద్ధులని సంగారెడ్డి లో జరిగిన ఘటన ఉదాహరణ అని ఆయన తెలిపారు. ఎప్పుడు ఏమి చేసినా గవర్నమెంట్ అధికారులు ఏం చేస్తున్నారు అని ఆలోచనలో లేకుండా కూడా ఏమి చేస్తే ఏమైతది అని తెలియకుండా కూడా పనులు చేస్తున్నారని ఆయన హెచ్చరించారు. ప్రతి పనికి ఒక యాక్ట్ ఉంటుంది లేదంటే గవర్నమెంట్లు మానుకోవాలి ఉన్నత స్థాయి అధికారులు కూడా ఎందుకో పరమశించలేదని ప్రశ్నించారు. హైదరాబాదులోని ఆసుపత్రిలో మంగళవారం పరామర్శించిన ప్రమాదం జరిగిన ఐదు రోజులైనా చికిత్స కోసం ఎన్ని రూపాయలు ఖర్చు చేసినా వారికి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు లేదంటే మా ప్రభుత్వం నుంచి మేము డబ్బులు పెట్టి హెూంగార్డును రక్షించుకుంటామని ఆయన తెలిపారు.

# జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి యాదగిరి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అందరికీ ఇంటి స్థలాలను అందించడమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం కృషి చేస్తుందని సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి మంగళవారం తెలిపారు.. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో విడుదల చేశారు ఇళ్ల స్థలాలకు సంబంధించి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంతో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మాటల్లో చెప్పడమే కాదు అందరికీ జర్నలిస్టులకు ఇల్లు వచ్చేలా చేస్తామని యాదగిరి తెలిపారు ఇలాంటి సంఘటనలు ఎన్ని వచ్చినా ఎవరు కూడా ఇళ్ల స్థలాలు ఇప్పించలేరని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న నాయకత్వంలో తెలంగాణలో వర్కింగ్ జర్నలిస్టులకు సంఘం కృషి చేస్తుందని జిల్లా శాఖ అధ్యక్షుడు యాదగిరి తెలిపారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తామని అదనపు కలెక్టర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అదన కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ వయోవృద్ధులకు ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. వయోవృద్ధులు జీవితంలో 90% అయిపోయింది కాబట్టి సంక్షేమానికి గాని కలుషిత కుటుంబంలో గానీ ఒకరకంగా ఉండాలని ఆయన వివరించారు. ఎందుకంటే నడవలేని పరిస్థితిలో కొంతమంది షుగర్ బీపీ లాంటివారు కొంతమంది ఉంటారని ఆయన తెలిపారు. వెన్నటికి తట్టుకొని వయోవృద్ధులు ఆదర్శంగా నిలవాలని ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారియల లలిత కుమారి పాల్గొన్నారు.

# దేవుడ్ని రాజకీయాల్లోకి లాగొద్దు



న్యూఢిల్లీ: తిరుమల లడ్డు వ్యవహారంలో అత్యున్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'లడ్డు కల్తీ జరిగినట్లు సాక్ష్యం ఉందా.. కల్తీ జరిగిందని చెప్పడానికి శ్యాంపిల్‌ను ల్యాబ్ కు పంపారా? ఎందుకు పంపలేదు?' అని ప్రశ్నించింది. 'కోట్లాదిమంది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశంపై రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు నేరుగా మీడియా ముందు ఎలా మాట్లాడతారు?' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలలోని ఔచిత్యాన్ని నిలదీసింది. 'కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచండి' అని పేర్కొంది. తిరుపతి లడ్డూ వివాదంపై కోర్టు పర్యవేక్షణలో, లేదా విచారణ జరిపించాలని వైసిపి ఎంపి, టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు సుబ్రమణ్యస్వామి, చరిత్రకారుడు విక్రమ్ సంపత్, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు దుష్యంత్ శ్రీధర్, సుదర్శన్ న్యూస్ యాంకర్ సురేష్ చవాన్కే దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవారు, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహాత్గీని ప్రశ్నించింది.

ఈ వివాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు అవసరమా? లేదా అనేదానిపై కేంద్ర ప్రభుత్వం నుండి సూచనలు కోరాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం కోరింది. అనంతరం కేసును గురువారానికి వాయిదా వేసింది.



# ఇజ్రాయెల్‌తో పోరాడుతూనే ఉంటాం..

ఇజ్రాయెల్‌తో నిరంతరం పోరాడుతూనే ఉంటామని, లెబనాన్‌పై దాడి చేస్తే తిప్పి కొట్టేందుకు తమ బలగాలు సిద్ధంగా ఉన్నాయని హిజ్బుల్లా డిప్యూటీ చీఫ్ నయీమ్ కస్సెమ్ అన్నారు. సుదీర్ఘ యుద్ధానికి హిజ్బుల్లా సిద్ధంగా ఉందని హెచ్చరించారు. నస్రల్లా మరణం మా ప్రణాళికలను మార్చలేదని స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఓ టెలివిజన్ ప్రసంగంలో మాట్లాడారు. భూదాడిని ప్రారంభించాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటే లెబనాన్‌ను రక్షించడానికి హిజ్బు మిలిటెంట్లు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న దాడుల్లో హిజ్బుల్లా అగ్ర కమాండర్లు హతమైనప్పటికీ, హిజ్బుల్లా ప్రస్తుతం కొత్త మిలిటెంట్లపై ఆధారపడుతోందని తెలిపారు. తమ సైనిక సామర్థ్యాలను ఇజ్రాయెల్ ఏ మాత్రం ప్రభావితం చేయలేదన్నారు. కాగా, హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా మరణానంతరం ఆ సంస్థకు తాత్కాలిక అధ్యక్షుడిగా కస్సెమ్ వ్యవహరిస్తున్నాడు. కొద్ది రోజులుగా ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. హిజ్బొల్లా మిలిటెంట్లే లక్ష్యంగా ఈ దాడులకు పాల్పడుతోంది. గత పది రోజుల్లో జరిగిన వివిధ దాడుల్లో హిజ్బుల్లా చీఫ్ నస్రల్లాతో సహా ఆ సంస్థకు చెందిన ఆరుగురు అగ్రనేతలు మరణించారు. అలాగే తమ దేశంలో 1000 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయినట్టు లెబనీస్ ఆరోగ్య శాఖ తెలిపింది. వీరిలో మహిళలు, పిల్లలే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. అనేక మంది స్థానభ్రంశం చెందినట్టు పలు కథనాలు పేర్కొంటున్నాయి. కాగా, అక్టోబరు 7న ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి హమాస్‌కు మద్దతుగా హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై రాకెట్లు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ హిజ్బుల్లాను లక్ష్యంగా చేసుకుంది.

# ఇజ్రాయెల్- లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారతీయ సైనికులను మోహరింపు

ఇజ్రాయెల్- లెబనాన్ హెజ్ బొల్లా మిలిటెంట్ సంస్థ మధ్య యుద్ధంతో పశ్చిమ ఆసియాలో నెలకొన్న సంక్షోభం ముదిరిపోతున్న క్రమంలో ఇజ్రాయెల్- లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారతీయ సైనికులను మోహరించినట్లు సెంటర్ ఫర్ జాయింట్ వార్ఫేర్ స్టడీస్ మాజీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. 'ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఇజ్రాయెల్- లెబనాన్ సరిహద్దుల్లో 120 కి.మీ.ల బ్లూలైన్ వెంబడి 600 మంది భారతీయ సైనికులను మోహరించారు. ఇజ్రాయెల్- లెబనాన్ మధ్య వివాదం పెరగకుండా నిరోధించడానికి ఐక్యరాజ్యసమితి శాంతి దళాలు పని చేస్తాయి. భారత సైనికులు అత్యంత సున్నితమైన ఈ ప్రాంతంలో యూఎన్ సిబ్బంది, శాంతి పరిరక్షక కార్యకలాపాలను రక్షించడం.. అలాగే సరిహద్దు వెంబడి హింస చెలరేగకుండా నిరోధించడం వారి ప్రాథమిక లక్ష్యం. కాగా మన సైనికుల భద్రత చాలా ముఖ్యమైనప్పటికి, ఆ ప్రాంతం నుంచి మన సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంపై భారత్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదని, కానీ, వారి శ్రేయస్సును తెలుసుకునేందుకు వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటుందని అశోక్ కుమార్ వెల్లడించారు. మరోవైపు హెజ్ బొల్లా మద్దతుగా ఇజ్రాయెల్ లకు వ్యతిరేకంగా ఇరాన్ సైనిక చర్యకు సిద్ధపడుతున్న నేపథ్యంలో పశ్చిమ ఆసియాలో భారత్ దౌత్య విధానం సంక్లిష్టంగా మారింది. ఇజ్రాయెల్ తో భారత్ మిత్ర బంధాన్ని కొనసాగిస్తునే చమురు అవసరాల నేపథ్యంలో ఇతర పశ్చిమ ఆసియా దేశాలతో విభేధాలు తలెత్తకుండా చాకచక్యంగా వ్యవహరించాల్సి ఉంది. భారత్ చమురు సరఫరా ప్రాజెక్టులలో చబహార్ పోర్టుకు ఇరాన్ కీలకంగా ఉండటంతో ఈ యుద్ధం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడితే అది నేరుగా భారత్ ఆర్థికవృద్ధిని ప్రభావితం చేస్తుందని అశోక్ కుమార్ అభిప్రాయపడ్డారు. పరిస్థితి మరింత క్షీణిస్తే గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న 9 మిలియన్ల మంది భారతీయుల శ్రేయస్సు ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు.

# శ్రీలంక ఎయిర్‌లైన్స్‌ను ప్రైవేటీకరించం



కొలంబో : నగదు సంక్షోభాన్ని తీవ్రంగా ఎదుర్కొంటున్న శ్రీలంక ఎయిర్‌లైన్స్‌ను విక్రయించాలని లేదా దాన్నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని గత ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలను నూతన అధ్యక్షుడు దిసనాయకె నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) ప్రభుత్వం రద్దు చేయనుంది. పర్యాటకాభివృద్ధికి గల ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని దేశ విమానయాన సంస్థను ప్రభుత్వంలోనే కొనసాగించాలని భావిస్తున్నట్లు ఎన్‌పిపి ఆర్థిక మండలి చైర్మన్ అనీల్ జయంత తెలిపారు. విమానయాన సంస్థను విక్రయించేది లేదని లేదా పెట్టుబడులు ఉపసంహరించేది లేదని స్పష్టం చేశారు. దానికి బదులుగా ఆ సంస్థ నిర్వహణను మెరుగుపరిచే కొత్త నమూనాను పరిశీలించనున్నట్లు చెప్పారు. తొలుత ప్రభుత్వ రంగంలో వున్న ఈ సంస్థ నుండి 51శాతం పెట్టుబడులను విక్రయించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు గానూ ఈ వైమానిక సంస్థకు గల 51 కోట్ల డాలర్ల రుణాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గత కేబినెట్ నిర్ణయించింది.

# వాంగ్‌చుక్ నిర్భందం ఆమోదయోగ్యం కాదు

పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను సింగు సరిహద్దుల్లో దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనేపథ్యంలో ఆయన్ను నిర్భందించడం ఆమోదయోగ్యం కాదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటు వందల మంది లద్దాఖీలను నిర్భందించడం ఆమోదయోగ్యం కాదు. లద్దాఖ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్న వృద్ధ పౌరులను దిల్లీ సరిహద్దుల్లో ఎందుకు నిర్భందించారు? మోదీ రైతులపై పన్నిన చక్రవ్యూహం మాదిరిగానే ఇది విచ్ఛిన్నమవుతుంది. లద్దాఖ్ వాణిని మీరు వినవలసి ఉంది' అని ఆయన పేర్కొన్నారు. ఇక, సోనమ్ వాంగత్‌చుక్, ఆయన మద్దతుదారులను సోమవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు సైతం స్పష్టంచేశారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో సెక్షన్ 163 విధించినట్లు ప్రకటించారు. ఇదిలాఉండగా.. పోలీసులు తనను నిర్భందించారని సోమన్ వాంగ్‌చుక్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'నన్ను, 150 మంది పాదయాత్రదారులను వెయ్యి మంది పోలీసు బలగాలు



కలిసి నిర్భందించారు. మాలో చాలా మంది వృద్ధులు, ఆర్మీ నుంచి రిటైర్డ్ అయిన వ్యక్తులు ఉన్నారు.

మా భవిష్యత్తు ఏంటో తెలియదు. మేము బాపు సమాధి వద్ద శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో.. ప్రజాస్వామ్య మాత.. హే రామ్!' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. సోనమ్ వాంగ్‌చుక్, ఇతర మద్దతుదారులు తమ డిమాండ్‌లను నెరవేర్చాలని గత నెల 1న లేహ్‌లో పాదయాత్ర ప్రారంభించారు. హిమాచల్ ప్రదేశ్‌కు వారి పాదయాత్ర చేరుకున్నాక వాంగ్‌చుక్ తమ పాదయాత్ర ఉద్దేశాన్ని వెల్లడించారు. ఐదేళ్ల క్రితం కేంద్రం తమకిచ్చిన వాగ్దానాన్ని గుర్తుచేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. ఇక, వారి డిమాండ్‌లలో ప్రధానమైనది లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చడం. ఇది స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది. ఇదిలాఉండగా.. 2019 ఆగస్టులో ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రం విభజించింది. అందులో లద్దాఖ్ కూడా ఒకటి.

# నేపాల్ వరదల్లో 192 మంది మృతి



ఖాట్మాండు : నేపాల్‌లో వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం వల్ల భారీగా ప్రాణనష్టం సంభవించింది. 192 మంది చనిపోయారు. కనీసం 30 మంది గల్లంతయ్యారు. గల్లంతయిన వారి కోసం వరుసగా మూడోరోజైన సోమవారం కూడా రెస్క్యూ బృందాలు ఆపరేషన్ కొనసాగించాయి. నేపాల్‌లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల కనీసం 192 మంది చనిపోయి ఉంటారని హోంమంత్రిత్వశాఖ ప్రతినిధి రిషిరామ్ తివారీ తెలిపారు. 194 మంది గాయాలపాలయ్యారు. ఆదివారం సింఘా దర్బార్‌లోని ప్రధాని కార్యాలయంలో నేపాల్ ప్రధానమంత్రి కెపి ఓలి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్స్‌ని మరింత పెంచాలని అఖిలపక్ష సమావేశం నిర్ణయించింది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ప్రదేశాల్లో నేపాల్ ఆర్మీ, పోలీసులు, సాయుధ పోలీసు సిబ్బంది మొత్తం 4,500 మంది రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమై ఉన్నారని హోంమంత్రిత్వశాఖ తెలిపింది. భారత్ నుంచి వచ్చే కూరగాయల్ని తాత్కాలికంగా నిలిపివేయడంతో అక్కడ మార్కెట్‌లో వాటి ధరలు విపరీతంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రోడ్లు, వందలాది ఇళ్లు, వంతెనలు ధ్వంసమయ్యాయి. వందలాది కుటుంబాలు నిర్వాసితులయ్యాయి. నేపాల్ రాజధాని ఖాట్మండుకు వెళ్లే అన్ని మార్గాలు బ్లాక్ చేశారు. దీంతో వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారని 'ఖాట్మాండు పోస్టు' అనే వార్తా పత్రిక తెలిపింది. రవాణాను తిరిగి పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని హోంమంత్రిత్వశాఖ అధికారి తివారీ తెలిపారు.

# మురికి బతుకులు

## అధికంగా 68 శాతం ఎస్సీ వర్గం నుంచే

న్యూఢిల్లీ: పట్టణాల్లోని మురికి పనుల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలవారే 90 శాతానికి పైగా ఉన్నారు. మురుగుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే కార్మికులుగా అధిక భాగం వారు ఉన్నారు. భారత్‌లోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యూటీ) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగర పాలక సంస్థల్లో ఉన్న 38 వేల మంది కార్మికుల్లో 91.9 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల నుంచి ఉన్నారు. వీరిలో ఎస్సీ వర్గం నుంచి అధికంగా 68.9 శాతం మంది, 14.7 శాతం మంది ఓబీసీలు, 8.3 శాతం మంది ఎస్టీలు ఉన్నారు. 8 శాతం మంది జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ కనీసం 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం సమాచారాన్ని వెల్లడించిన విషయం విదితమే. ప్రమాదకర పరిస్థితులు దేశవ్యాప్తంగా మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికుల (ఎస్ఎస్‌డబ్ల్యూ) ప్రొఫైల్‌ను కేంద్ర సామాజిక, సాధికారత మంత్రిత్వ శాఖ తన 'నమస్తే' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నది. అన్ని మురుగు కాలువల పనిని యాంత్రికీకరించటం, ప్రమాదకరమైన శుభ్రపరిచే పనుల కారణంగా నమోదయ్యే మరణాలను నివారించటం నమస్తే కార్యక్రమ ఉద్దేశం.

మాన్యువల్ స్కావెంజర్ల పునరావాసం (ఎస్ఆర్ఎంఎస్) స్వయం ఉపాధి పథకం స్థానంలో 2023-24లో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. అయితే, దేశంలో మాన్యువల్ స్కావెంజింగ్ ముగిసిందనీ, అయితే ఇప్పుడు పరిష్కరించాల్సింది మురుగుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రపర్చటంలో ప్రమాదకర పరిస్థితులను అని కేంద్రం భావిస్తున్నది. నమస్తే కార్యక్రమనేది నేరుగా మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే కార్మికులను లక్ష్యంగా చేసుకుంటుంది. ఇందులో వాహన డ్రైవర్లు, హెల్పర్లు, మెషిన్ ఆపరేటర్లు, క్లీనర్లు కూడా ఉంటారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వారికి భద్రతా శిక్షణ, పరికరాలను అందించటం, మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికులను శానిటేషన్ వ్యవస్థాపకులుగా మార్చగల మూలధన రాయితీలను అందించటం దీని లక్ష్యం. ఏడాది క్రితం ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి 3326 పట్టణ, నగర పాలక సంస్థలు (యూఎల్‌బీలు) ప్రక్రియను ప్రారంభించాయి. సుమారు 38 వేల ఎస్ఎస్‌డబ్ల్యూలను రూపొందించాయి. ఇప్పటి వరకు 283 యూఎల్‌బీలు సున్నా ఎస్ఎస్‌డబ్ల్యూలను నమోదు చేశాయి. అలాగే, 2364 యూఎల్‌బీలు పది కంటే తక్కువ చొప్పున నమోదు చేశాయి. కేరళ, రాజస్థాన్, జమ్మూకాశ్మీర్ వంటి 12 రాష్ట్రాలు, యూటీలు ప్రొఫైలింగ్ ప్రక్రియను రూపొందించాయి. ఏపీ, గుజరాత్, యూపీ, ఎంపీ, మహారాష్ట్ర వంటి 17 రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతుండటం గమనార్హం. ఇక తమిళనాడు, ఒడిశా వంటి రాష్ట్రాలు ఎస్ఎస్‌డబ్ల్యూల స్థానంలో స్వంతంగా కార్యక్రమాలను నడుపుతున్నాయి. అయితే, ఈ రెండు రాష్ట్రాల నుంచి కేంద్రానికి సమాచారం లేదు.

# ఇజ్రాయెల్‌పై దాడి చేస్తే..

## ఇరాన్‌కు అమెరికా స్ట్రాంగ్ వార్నింగ్

వాషింగ్టన్: పశ్చిమాసియా భగ్గుమంటోన్న తరుణంలో మిత్ర దేశం ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతుగా వ్యాఖ్యలు చేసింది. దానిపై నేరుగా దాడికి పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యూఎస్ రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఇరాన్‌ను హెచ్చరించారు. ఇజ్రాయెల్‌కు తనను తాను రక్షించుకునే హక్కు ఉందని పునరుద్ఘాటించారు. "భద్రతాపరమైన పరిస్థితులు, ఇజ్రాయెల్ ఆపరేషన్ల గురించి ఆ దేశ రక్షణమంత్రితో నేను మాట్లాడాను. తనను తాను రక్షించుకునేందుకు ఇజ్రాయెల్‌కు ఉన్న హక్కుకు మా మద్దతు ఉంటుందని నేను స్పష్టం చేశాను. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై జరిగిన ఆ తరహా దాడులకు తావులేకుండా ఉండేందుకు సరిహద్దు వెంబడి హెజ్‌బొల్లాకు చెందిన నిర్మాణాలను నిర్వీర్యం చేయాల్సిన అవసరాన్ని మేం గుర్తించాం. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు సురక్షితంగా తమ ఇళ్లకు తిరిగివెళ్లాలి. దానికి



దౌత్యపరమైన తీర్మానం అవసరమని స్పష్టంచేశాను. ఇరాన్, దాని మద్దతున్న గ్రూప్‌ల నుంచి అమెరికా సిబ్బంది, మిత్రులను రక్షించుకునేందుకు యూఎస్ సంసిద్ధంగా ఉంది. ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి పాల్పడితే.. ఇరాన్ తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని లాయిడ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇజ్రాయెల్ నేర చర్యలకు శిక్ష తప్పదని, తమ దేశం తగురీతిలో స్పందిస్తుందని ఇరాన్ విదేశాంగమంత్రి నుంచి తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అమెరికా నుంచి ఈ స్పందన వచ్చింది. ఇదిలాఉంటే.. హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా లక్ష్యంగా లెబనాన్ రాజధాని నగరం బీరుట్‌లో ఇజ్రాయెల్ భీకర దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ దాడిలో నస్రల్లా హతమయ్యాడు. అయితే ఎయిర్‌స్ట్రైక్స్ గురించి తమకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని అమెరికా వెల్లడించిన సంగతి తెలిసిందే.

# అమెరికా సరిహద్దుల్లోకి దూసుకొచ్చిన రష్యా ఫైటర్ జెట్

రష్యా యుద్ధ విమానం మరోసారి అమెరికా సరిహద్దుల్లో దుందుడుకుగా వ్యవహరించింది. దీనికి సంబంధించిన వీడియోను సైనిక అధికారులు విడుదల చేశారు. మాస్కో విమానాన్ని వెనక్కి పంపడానికి అమెరికా కూడా ఎఫ్-16 ఫైటర్‌జెట్‌ను రంగంలోకి దించాల్సి వచ్చింది. ఈ వీడియోలో రష్యాకు చెందిన ఫైటర్‌జెట్ అమెరికా విమానానికి కొన్ని అడుగుల దూరం వరకు వచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటన నార్తర్న్ అమెరికన్ ఏరోస్పేస్ కమాండ్ పరిధిలో సెప్టెంబర్ 23న జరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో అలాస్కా ఎయిర్ డిఫెన్స్ జోన్‌లోకి తరచూ రష్యా విమానాలు చొచ్చుకొస్తున్నాయి. "రష్యాకు చెందిన సు-35 విమానం అసురక్షితంగా ప్రయాణించింది. ఇది ఏమాత్రం ప్రొఫెషనల్ ఎయిర్‌ఫోర్స్‌లా అనిపించలేదు" అని ఆ కమాండ్ అధిపతి జనరల్ గ్రెగరీ గ్యూలాంట్ పేర్కొన్నారు. ఈ అంశంపై రష్యా దౌత్య కార్యాలయానికి కూడా ఈ ఘటనపై సమాచారం పంపించారు. ఇటీవల ఎనిమిది రష్యా ఫైటర్ జెట్లు, నాలుగు యుద్ధ నౌకలు, రెండు జలాంతర్గాములు అమెరికా భూభాగం దిశగా దూసుకొచ్చాయి. ఈ బృందంలో రెండు సబ్‌మెరైన్లు ఒక ఫ్రిగేట్, ఒక టగ్‌బోట్ ఉన్నట్లు అమెరికా తీర భద్రత దళం నాడు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇవి సముద్ర సరిహద్దును దాటి 30 మైళ్ల లోపలికి వచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం అమెరికా ప్రాదేశిక జలాల పరిధికి వెలుపల ఉన్న యూఎస్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో ఇవి ప్రయాణిస్తున్నట్లు పేర్కొంది. అప్పట్లో ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక జులైలో రష్యా, చైనా బాంబర్ విమానాలు అలాస్కా గగనతలానికి అత్యంత సమీపంలో ప్రయాణించాయి. ఆ రెండు దేశాల మధ్య సహకారాన్ని తెలియజేసేలా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నట్లు అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ పేర్కొన్నారు.

https://epaper.vasthavatelangana.com
బుధవారం, 02 అక్టోబర్, 2024
వాస్తవ తెలంగాణ


# అగాధంలోకి కీలక రంగాలు



దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన మౌలిక వసతుల రంగాలు ప్రతికూల వృద్ధిని చవిచూశాయి. మూడున్నరేళ్ల తర్వాత తొలిసారి మైనస్ స్థాయికి పడిపోయాయి. కేంద్ర పరిశ్రమల, వాణిజ్య మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2024 ఆగస్టులో ఎనిమిది కీలక రంగాల్లో 1.8 శాతం ప్రతికూల వృద్ధి నమోదయింది. ముఖ్యంగా బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ప్రొడక్ట్స్, సిమెంట్, విద్యుత్ రంగాల్లో ఉత్పత్తి భారీగా క్షీణించింది. ఇంతకు క్రితం జులైలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ లాంటి ఎనిమిది కీలక రంగాలు 6.1 శాతం వృద్ధిని నమోదు చేశాయి.ఆగస్ట్ నెలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, సిమెంట్, విద్యుత్ రంగాలు వరుసగా 8.1 శాతం, 3.4 శాతం, 3.6 శాతం, 1 శాతం, 3 శాతం, 5 శాతం చొప్పున ప్రతికూల వృద్ధి చోటుచేసుకున్నాయి. . సహజ వాయువు ఉత్పత్తి వరుసగా రెండో మాసంలోనూ మందగించింది. గత తొమ్మిది నెలల్లో ఎన్నడూ లేని విధంగా సిమెంట్ రంగం క్షీణించగా.. రిఫైనరీ ఉత్పత్తులు మూడు నెలల్లో రెండో సారి పతనమయ్యాయి. మరోవైపు ఎరువులు 3.2 శాతం వృద్ధితో కొంచెం నయమనిపించాయి.. స్టీల్ ఉత్పత్తి 4.5 శాతానికి మందగించింది. 2024లో ఇదే నెలలో ఉక్కు రంగం 16.4 శాతం వృద్ధి సాధించింది. దేశంలోని మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి)లో కీలక రంగాల వాటా 40.27 శాతంగా ఉంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఎనిమిది రంగాలు మైనస్‌లోకి జారుకోవడంతో దేశ ఆర్థిక వ్యవస్థ డిమాండ్‌లో తీవ్ర ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయని భావించవచ్చు. ఈ ఏడాది ఆగస్టులో కీలక రంగాల పరిశ్రమల ఉత్పత్తి భయంకరంగా పడిపోయిందని ఇక్రా రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. గడచిన 42 నెలల్లో ఇదే అతి పెద్ద పతనం అని తెలిపింది.

# నీటి సీసాలపై 5% జీఎస్‌టీ విధించాలి

ఆల్కహాలేతర పానీయాలపై (సీసాల్లో విక్రయించే మంచి నీళ్లు, సాఫ్ట్‌డ్రింక్స్ లాంటివి) జీఎస్‌టీ రేటును హేతుబద్ధీకరించాలని, చక్కెర పరిమాణం ఆధారంగా వీటికి పన్నురేటు నిర్ణయించాలని ఇండియన్ బేవరేజ్ అసోసియేషన్ సూచించింది. సానుకూల విధానాల ద్వారా ప్రోత్సహిస్తే, 2030 కల్లా రూ.1.5 లక్షల కోట్ల పరిమాణానికి చేరే సామర్థ్యం ఈ రంగానికి ఉందని తెలిపింది. ప్రస్తుతం ఈ విభాగ పరిమాణం రూ.60,000 కోట్ల స్థాయిలో ఉందని అంచనా.
'భారత ఆహార ప్రాసెసింగ్ రంగంలో ఆల్కహాలేతర పానీయాలు కీలకం. అంతర్జాతీయ తయారీ కేంద్రంగా మనదేశాన్ని తీర్చిదిద్దడంలో ఈ విభాగమూ ముఖ్య భూమిక పోషించగలద'ని ఇండియన్ బేవరేజ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జె.పి.మీనా తెలిపారు. కార్బొనేటెడ్ పానీయాలపై పన్ను విధానాల మీద ఐసీఆర్ఐఈఆర్ నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 లీటర్లు లేదా అంతకుమించి నీళ్ల సీసాలకు 18%, 20 లీటర్ల లోపైతే 18%.. ఇలా వేర్వేరుగా కాకుండా నీళ్ల సీసాలన్నింటికీ 5% జీఎస్‌టీ విధించాలని సూచించారు. నీళ్ల సీసాల సరఫరా విభాగంలోకి మరిన్ని ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుందని చెప్పారు. జీఎస్‌టీ విధానాన్ని అమల్లోకి తెచ్చిన సమయంలో ఆల్కహాలేతర పానీయాలను హానికారక ఉత్పత్తుల (పొగాకు, ఆల్కహాల్) విభాగంలోకి చేర్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చక్కెర ఎక్కువ ఉంటే అధిక జీఎస్‌టీ, తక్కువ ఉంటే తక్కువ జీఎస్‌టీ వసూలు చేయాలని సూచించారు. కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింక్స్‌పై చక్కెర పరిమాణం ఆధారంగా పన్ను విధించాల్సిన అవసరం ఉందని, అంతర్జాతీయంగా విధాన రూపకర్తలు ఏకాభిప్రాయంతో ఉన్నట్లు ఐసీఆర్ఐఈఆర్ తెలిపింది. దేశంలోని స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎన్ఎఫ్‌బీ)లు ఆర్థిక అనిశ్చితికి గురికాకుండా, వ్యవస్థాగతంగా నష్టభయాలు ఎదురవకుండా, తమ పాలనా ప్రమాణాలను బలోపేతం చేసుకునేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రోత్సహిస్తోందని డిప్యూటీ గవర్నర్ జె. స్వామినాథన్ పేర్కొన్నారు. ఎన్ఎఫ్‌బీ డైరెక్టర్ల సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడుతూ 'కొన్ని ఎస్ఎఫ్‌బీల ధోరణులు చూస్తుంటే నిరుత్సాహం కలుగుతోంది. అవి అదనంగా వడ్డీ రేట్లు విధించడం, వాయిదాలను ముందస్తుగా వసూలు చేయడం, అలా తీసుకున్న కిస్తీలను రుణాలకు జమ చేయకపోవడం, అధిక ఛార్జీలు విధించడం వంటివి చేస్తున్నాయి. బ్యాంకుల వ్యూహాల అమలుకు యాజమాన్యాలు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఎస్ఎఫ్‌బీ బోర్డులు సరైన నాయకులను ఎంపిక చేసుకునే ప్రణాళికలకు ప్రాధాన్యం ఇవ్వాలి.






# కుప్పకూలిన మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు చవి చూశాయి. అమ్మకాల ఒత్తిడితో సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1250 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 50 సూచీ 25,850 దిగువన నమోదయ్యింది. రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌ల్లో భారీగా అమ్మకాల ఒత్తిడి నెలకొనడంతో ఒక్క పూటలోనే బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3.55 లక్షల కోట్లు ఆవిరయ్యింది. ఇటీవల వరుసగా పెరుగుతూ నూతన గరిష్ఠాలకు చేరిన సూచీల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. మరోవైపు విదేశీ మదుపర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వల్ల మార్కెట్లలో ప్రతికూలత నెలకొంది. ఉదయం 85,209 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ సూచీ.. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో ఏకంగా 84,257 కనిష్ఠాన్ని చవి చూసింది. తుదకు 1272 పాయింట్లు లేదా 1.49 శాతం నష్టంతో 84,299.78కు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 368 పాయింట్లు లేదా 1.41 శాతం నష్టపోయి 25,810.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. రిలయన్స్ షేర్ ఏకంగా 3.23 శాతం లేదా రూ.98.60 పతనమై రూ.2,953.80 వద్ద ముగిసింది. మరోవైపు జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, టైటాన్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడిన వాటిలో ఉన్నాయి. ఇటీవల చైనా ప్రభుత్వం వృద్ధికి ఊతమిచ్చేలా పలు చర్యలు, విధానాలు ప్రకటించడంతో విదేశీ మదుపర్లు అక్కడి మార్కెట్లపై ఆసక్తిని కనబర్చి ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు పెరిగాయి. దీంతో భారత మార్కెట్లపై ప్రతికూలం పడింది.


పశ్చిమసియాలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ వరుస దాడుల వల్ల నెల కొన్న భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు మదుపర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.81 శాతం, 0.75 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.3.55 లక్షల కోట్లు హరించుకుపోయి రూ.474.38 లక్షల కోట్ల వద్ద ముగిసింది.

# ఆరోగ్య బీమా పాలసీదారులకు గుడ్ న్యూస్..



ఆరోగ్య బీమా ఉంటే జీవితానికి ధీమా ఉంటుందని చాలా మంది నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో చాలా మంది ఈ ఆరోగ్య బీమా(హెల్త్ ఇన్సూరెన్స్)ను తీసుకుంటున్నారు. ముఖ్యంగా కరోనా అనంతర పరిణామాల్లో ఈ బీమాకు డిమాండ్ పెరిగింది. కాగా ఇన్సూరెన్స్ రెగ్యూలేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్డీఏఐ) ఇటీవల హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలకు కొన్ని ప్రత్యేక మార్గదర్శకాలను అందించింది. సేవల్లో నాణ్యతను పెంచడంతో పాటు పాలసీ హెూల్డర్లకు యాక్సెసబులిటీ పెంచేందుకు ఉపకరించే విధంగా ఈ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మార్పులు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్న వారి అవసరాలను తీర్చే విధంగా ఉన్నాయి. అలాగే ఇన్సూరెన్స్ ఉత్పత్తులు మరింత యూజర్ ఫ్రెండ్లీగా ఉండేందుకు ఇక ఉపకరిస్తాయి. ఆ నిబంధనలు, మార్గదర్శాల గురించిన పూర్తి సమాచారం ఇప్పుడు తెలుసుకుందాం.. అన్ని వయసుల వారికి.. ఇప్పటి వరకూ ఆరోగ్య బీమా తీసుకునేందుకు కేవలం 65ఏళ్ల లోపు వారే అర్హులు. ఇప్పుడు ఆ నిబంధనను ఐఆర్డీఏఐ తొలగించింది. ప్రతిచోటా నగదు రహితం.. పాలసీదారులు ఏ ఆసుపత్రిలోనైనా నగదు రహిత చికిత్సను పొందేందుకు అర్హులు. ఆ ఆసుపత్రి వారి బీమా సంస్థ నెట్‌వర్క్ జాబితా పరిధిలోకి రాకపోయినా ఇది వర్తిస్తుంది. నగదు రహిత ప్రతిచోటా చొరవ పాలసీదారులకు వారి చికిత్స సౌకర్యం, వైద్యుడు, తదితర అంశాల ఆధారంగా ఆసుపత్రిని ఎంచుకునే స్వేచ్ఛను ఇస్తుంది. ఆ ఆసుపత్రి అతని లేదా ఆమె బీమా సంస్థ కింద ఎంప్యానెల్ చేసిం ఉందా లేదా అనే దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నగదు రహిత క్లెయిమ్‌లకు త్వరిత ఆమోదం.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అభ్యర్థనను స్వీకరించిన మూడు గంటలలోపు దానిని మంజూరు చేయాలని ఐఆర్డీఏఐ బీమా సంస్థలను ఆదేశించింది.

# ఎఫ్‌అండ్ఓ నిబంధనల కఠినతరంపై నిర్ణయాల్లేవు




చిన్న మదుపర్లు అధికంగా నష్టాలు చవిచూస్తున్న ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఓ) ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనలను కఠినతరం చేయడంపై, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ బోర్డు ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదు. ఎఫ్అండ్ఓ ట్రేడింగ్ నియంత్రణకు పలు ప్రతిపాదనలను సూచిస్తూ జులైలో ఓ చర్చాపత్రాన్ని సెబీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ ప్రతిపాదనలపై సోమవారం జరిగిన సెబీ బోర్డు సమావేశం నిర్ణయం తీసుకుంటుందని మార్కెట్ వర్గాలు ఎదురుచూసినా, వాటి జోలికి వెళ్లలేదు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపణల అనంతరం, ఆమె నేతృత్వంలో జరిగిన తొలి బోర్డు సమావేశం కావడంతో అందరు ఆసక్తి చూపారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనల్లో సవరణ, పెట్టుబడి సలహాదార్లు, పరిశోధన విశ్లేషకులకు అర్హతా పరిమితుల సడలింపు సహా మొత్తం 17 ప్రతిపాదనలకు ఈ సమావేశంలో సెబీ బోర్డు ఆమోదం తెలిపింది. ప్యాసివ్ మ్యూచువల్ ఫండ్ పథకాలకు సంబంధించి సరళీకృత నిబంధనల విధానానికి సెబీ ఆమోదం తెలిపింది. ప్రాయోజిత సంస్థల (స్పాన్సర్స్)కు అర్హతలు (నికర సంపద, లాభదాయకత, గత పనితీరు), ట్రస్టీల బాధ్యతలు, అనుమతుల ప్రక్రియ, వివరాల వెల్లడి నిబంధనలను సరళీకరించింది. ప్రామాణిక సూచీల పనితీరును ప్రతిబింబించే ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్, ఈక్విటీ ట్రేడెడ్ ఫండ్స్‌ను ప్యాసివ్ మ్యూచువల్ ఫండ్స్‌గా వ్యవహరిస్తారు. అధిక నష్టాన్ని భరించే సామర్థ్యమున్న మదుపర్లకు కొత్త పెట్టుబడి పథకాన్ని (అసెట్ క్లాస్) తీసుకు రావాలనే ప్రతిపాదనకు సెబీ ఆమోదం తెలిపింది. ఇందులో కనీసం ఒక మదుపరి కనీసం రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పెట్టుబడిగా పెట్టొచ్చు. మధ్యవర్తిత్వ సంస్థలు (ఇంటర్మీడియరీస్) సెక్యూరిటీస్ చట్టాల ఉల్లంఘనలను నియంత్రించేందుకు ఇంటర్మీడియరీస్ నిబంధనల్లో 'సమ్మరీ ప్రొసీడింగ్' కోసం నిబంధనలు తీసుకు రానున్నారు.

# అష్నీర్ గ్రోవర్‌తో భారత్‌పే సెటిల్‌మెంట్



ఫిన్‌టెక్ సంస్థ భారత్‌పే.. ఆ కంపెనీ మాజీ సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్‌తో సెటిల్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నెలల తరబడి సాగిన చట్టపరమైన, ప్రజా వివాదానికి ముగింపు పలికింది. ఈ ఒప్పందం ప్రకారం.. గ్రోవర్‌కు భారత్‌పేతో ఇకపై ఎలాంటి సంబంధం ఉండదు. కంపెనీ షేర్ హెూల్డింగ్‌లో భాగం కూడా ఉండదు. గ్రోవర్ తన వాటాలో కొంత భాగాన్ని భారత్‌పే బోర్డుకు బదిలీ చేస్తారు. మిగిలిన మొత్తాన్ని అతనితో సంబంధం లేకుండా, కుటుంబ ట్రస్టు నిర్వహిస్తుంది. ఇరుపక్షాలు చట్టపరమైన కేసులను కొనసాగించబోవని భారత్‌పే, గ్రోవర్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఫిన్‌టెక్ యునిక్రాన్ నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై దిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం దీపక్ గుప్తాను అరెస్టు చేసిన కొద్ది రోజులకు భారత్‌పేలో ఈ సెటిల్‌మెంట్ కుదరడం గమనార్హం. అష్నీర్ గ్రోవర్ భార్య మాధురీ జైన్ గ్రోవర్ సోదరి భర్తే దీపక్ గుప్తా. కంపెనీ ప్రయోజనం కోసం అతని వద్ద నిర్దిష్ట సంఖ్యలో ఉన్న షేర్లను రెసిలెంట్ గ్రోత్ ట్రస్ట్‌కు బదిలీ చేయనున్నారు. మిగిలిన షేర్లు అతని కుటుంబ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తారు. అసలేం జరిగింది?: 2022 జనవరిలో కోటక్ మహీంద్రా బ్యాంక్ సిబ్బందిపై అసభ్యకర పదజాలం వినియోగించారన్న ఆరోపణలతో పాటు, మోసపూరిత విధానాలు అనుసరించారని వార్తలు రావడంతో భారత్‌పే కంపెనీ గ్రోవర్‌ను సెలవుపై పంపింది. 2022 ఫిబ్రవరిలో పాలనా సమీక్ష కోసం శామ్, అల్వారెజ్, మార్సల్ (ఏ అండ్ ఎం), పీడబ్ల్యూసీలను భారత్‌పే నియమించుకుంది.

ఏ అండ్ ఎం నివేదికలో మాధురీ జైన్ గ్రోవర్, ఆమె కుటుంబ సభ్యులు, సోదరుడు శ్వేతాంక్ జైన్, బావ దీపక్ జగదీశ్రమ్ గుప్తా భారత్‌పేలో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించింది.

# బంగారు రుణాలు ఇచ్చే వారికి ఆర్బీఐ హెచ్చరిక

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారంపై రుణాలు ఇచ్చే సంస్థల పనితీరులో అనేక అవకతవకలను గుర్తించిందని, వారి విధానాలు, పోర్ట్‌ఫోలియోలను సమీక్షించాలని కోరింది. రుణదాతలకు పంపిన సందేశంలో సెంట్రల్ బ్యాంక్ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటంపై ఇటీవలి సమీక్షలో బంగారు ఆభరణాలు, ఆభరణాలపై ఇచ్చిన రుణాలకు సంబంధించి అనేక లోపాలు వెల్లడయ్యాయి. ఆర్‌బిఐ ప్రకారం.. రుణాల సోర్సింగ్, వాల్యుయేషన్ కోసం థర్డ్ పార్టీలను ఉపయోగించడంలో లోపాలు, కస్టమర్ లేనప్పుడు బంగారం మదింపు, తగిన శ్రద్ధ లేకపోవడం, డిఫాల్ట్‌ల సందర్భంలో బంగారు రుణాలు, బంగారు ఆభరణాల ముగింపు వినియోగాన్ని ట్రాక్ చేయలేకపోవడంలో పారదర్శకత లేకపోవడం వంటి లోపాలు వేలం సమయంలో గుర్తించింది ఆర్బీఐ. రేటింగ్ ఏజెన్సీ ICRA ఇటీవలి అధ్యయనం ప్రకారం, ఆర్బీఐ ఇటీవలి చర్యలు తీసుకున్నప్పటికీ, బంగారు రుణాలలో మంచి వృద్ధి ఉంది. మార్చి 2025 నాటికి వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో రూ. 10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. బంగారంపై రుణాలు ఇచ్చే వ్యాపారంలో నిమగ్నమైన అన్ని సంస్థలు తమ విధానాలను సమగ్రంగా సమీక్షించాలని, లోపాలను గుర్తించి, సకాలంలో సరైన దిద్దుబాటు చర్యలను ప్రారంభించాలని ఆర్బీఐ సూచించింది. ఆర్బీఐ నోటిఫికేషన్ ప్రకారం.. అవుట్‌సోర్సింగ్ కార్యకలాపాలు, థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్‌లపై ఈ సంస్థలకు తగిన నియంత్రణ ఉందని కూడా నిర్ధారించుకోవాలని, గోల్డ్ లోన్ లెండింగ్ సంస్థలు తమ చర్య గురించి మూడు నెలల్లోగా ఆర్బీఐ సీనియర్ సూపర్‌వైజరీ మేనేజర్‌కి తెలియజేయవచ్చని పేర్కొంది. ఈ విషయంలో మార్గదర్శకాలను పాటించకపోవడాన్ని రిజర్వ్ బ్యాంక్ తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794